అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



అచలగురు మాతాజీ శీలం సూర్యకాంతమాంబ సమేత
అచలగురూజీ వెంకటదాసార్యులు

సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక

SDU NEWS
SATHYA DEEPIKA UDAYAM
PLEASE SUBSCRIBE | SHARE | LIKE

ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 118 | ఆదివారం 01-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00



పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట చర్యలు
- సీసీటీవీ, వెబ్‌కాస్టింగ్, పోలీస్ బందోబస్తుతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

రాష్ట్రానికి మరో తుపాను దృష్ట్యా ముందస్తు చర్యలు



- నవంబరు 3, 4 తేదీల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలకు అస్కారం
- విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్‌కు అంతరాయం లేకుండా తగిన జాగ్రత్తలు
- తుఫాను వల్ల పడిపోయిన కొబ్బరి, అరటి రైతులకు తగిన నష్ట పరిహారం
- రియల్ టైమ్ గవర్నెన్స్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

అమరావతి,**సత్యదీపిక ఉదయం**

అర్నబ్ తుపాను నష్టాల నుంచి రాష్ట్రాన్ని సాధారణ స్థితికి తీసుకొచ్చే పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడంతో పాటు, మరో తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం రేపటికి తుపానుగా బలపడే అవకాశాలున్నాయని, నవంబర్ 2, 3, 4 తేదీల్లో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వివరించారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సోసైటీ నుంచి



ర్యాపిడోలో బంగారం పంపిస్తే..

- ర్యాపిడో పార్సిల్ సర్వీస్‌లో భారీ మోసం.. బంగారంతో డ్రైవర్ పరార్
- రూ.62,383 విలువైన బంగారు ఆభరణాలతో ఉడాయింపు
- నాగోల్‌కు ఆభరణాలు పంపిస్తే మధ్యలోనే మాయం
- పెట్రోల్ ఖర్చులంటూ అదనంగా రూ.100 వసూలు
- పార్సిల్ అందలేదని ఫోన్ చేస్తే నంబర్ బ్లాక్
- వివో కార్యాలయం నుంచి బంగారు ఆభరణాలు తీసుకెళ్లిన డ్రైవర్
- బంధువులకు చేరాల్సిన పార్సిల్ డ్రైవర్ చేతిలోనే మాయం
- ర్యాపిడో కస్టమర్ కేర్‌ను ఆశ్రయించిన బాధితుడు
- న్యాయం కోసం జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

రాజకీయాల్లో ఓ శకుని.. శిఖండి గా జగన్

-ఎన్నికల్లో అక్రమాలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం
-మరో 24 గంటల్లో వైకాపాను భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధం
-కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టడం ఖాయం
-ఓటమిని జీర్ణించుకోలేక వ్యక్తిగత ప్రతిష్ఠపై జగన్ దాడి
-మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం

అమరావతి, **సత్యదీపిక ఉదయం**

మరో 24 గంటల్లో పురపాలక ఎన్నికల ద్వారా వైకాపాను భూస్థాపితం చేసి, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు విశాఖ నుంచి అనంతపురం వరకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, భాజపా జాతీయ నాయకుడు సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎదురయ్యే పరాజయాన్ని జీర్ణించుకోలేక జగన్ రాజకీయాల్లో శకుని పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. సొంత సోదరి కుమార్తె వివాహానికి ఆమె ఇంటినే ఇచ్చేందుకు కూడా





రైతులంతా అప్రమత్తంగా ఉండాలి

మిగతా 2లో

-పంటల రక్షణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
-రైతులకు అండగా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలి
-భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలి
--మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్..



హైదరాబాద్ : **సత్యదీపిక ఉదయం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మియాపూర్ భూముల విషయంలో బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిపోనున్నారని దుయ్యబట్టారు. సీఎంకు అబద్ధాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని వ్యాఖ్యనించారు.మియాపూర్ భూములు తెలంగాణ ప్రభుత్వానికి చెందినవేనని సుప్రీంకోర్టు వెల్లడించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అబద్ధాలతో క్రెడిట్ చోరీలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

మిగతా 2లో

మనమిత్ర ఆలోచన అద్భుతం

-ఆర్టీజీఎస్ నుంచి విపత్తుల నిర్వహణ విధానం భేష్
-ఏపీ చొవర మిగిలిన రాష్ట్రాలకూ ఆదర్శం కావాలి
-కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్

అమరావతి **సత్యదీపిక ఉదయం**

అర్నబ్ తుపాన్ కలిగించిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వ పరిశీలనా బృందం రాష్ట్రానికి వచ్చింది. ఇందులో భాగంగా శనివారం ఈ బృందం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించింది. ఆర్టీజీ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ లు ఈ బృందానికి స్వాగతం పలికారు. అర్నబ్ తుపాన్ వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం గురించి కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంయిక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన బృందం రాష్ట్రానికి వచ్చింది. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్ అధికారులు తుపాన్ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ముందస్తు సన్నద్ధత చర్యల గురించి కేంద్ర బృందానికి వివరించారు.



ప్రాణనష్టం తగ్గించగలిగాం:

అర్నబ్ గురించి ఆరు రోజుల ముందు నుంచే ప్రజలను నిరంతరం అప్రమత్తం చేశాం, ఆర్టీజీఎస్ నుంచి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్ డీఎంఏ) నుంచి ప్రజలకు నిరంతరం తుపాన్ హెచ్చరికలు జారీ చేశామని ఆర్టీజీఎస్ అధికారులు తెలిపారు.



బాధిత విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- రాప్తాడు ఘటనపై హోంమంత్రి అనిత తీవ్ర ఖండన
- బాధిత విద్యార్థిని తల్లితో ఫోనులో మాట్లాడి పరామర్శ
- విద్యార్థిని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం
- మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- నిందితుడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షిస్తాం

2లో

రాజకీయాల్లో ఓ శకుని.. శిఖండి గా జగన్

అంగీకరించని వ్యక్తి, రాజకీయాల్లో మాత్రం శకునిలా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని మండిప డ్డారు. సొంత ప్రసార మాధ్యమాల ద్వారా వాస్తవాలను వక్రీకరిస్తూ వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేయడం జగన్ రాజకీయ సంస్కృతికి నిదర్శనమని దుయ్యబట్టారు.

తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక వ్యక్తుల పేర్లతో తప్పుడు ప్రచారాలు చేయించడం, ఆడియోలోని సారాంశాన్ని వక్రీకరించి రాజకీయ గందరగోళం సృష్టించడం జగన్‌కు అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. ధర్మవరంలో రెండేళ్ల కిందట కలవల రాము స్థల వివాదంలో న్యాయం చేయాలని కోరుతూ మాట్లాడిన అంశాలను వక్రీకరించి, తాను బెదిరించినట్లు ఇప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. తన ద్వారా ఆయనకు న్యాయం జరిగిందని, అయితే వాస్తవాలను వక్రీకరించి రాజకీయాలకు ముడిపెట్టడం ద్వారా తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు.

శిఖండిలా తెరవెనుక ఉండి తప్పుడు ప్రచారాలు:

తాను ఇటీవల అనంతపురంలో ఉద్యోగులతో మాట్లా డుతూ వారి సమస్యల పరిష్కారానికి అనుకూలంగా స్పందిస్తే, బెదిరించినట్లు జగన్ సొంత మీడియా ద్వారా ప్రచారం చేయించారని మంత్రి గుర్తు చేశారు. అయితే స్వయంగా ఆనాటి ఉద్యోగులే ఆ ప్రచారాన్ని ఖండించారని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా శిఖండిలా తెరవెనుక ఉండి తన మీడియా ద్వారా వ్యక్తులపై బురదజల్లడం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు.

ఉద్యోగుల సమస్యలపై మాట్లాడిన అంశాలను కూడా వక్రీకరించడం ఏమిటని ప్రశ్నించారు.రాజకీయ విమర్శలు చేయాలంటే ప్రజల ముందుకు వచ్చి మాట్లాడాలి. మీ హయాంలో ప్రజలకు ఏం చేశారు? ఏయే హామీలు అమలు చేశారు? రాష్ట్రానికి ఏం మేలు చేశారు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పండి. అంతేకానీ వ్యక్తిగత వివాదాలను రాజకీయాలకు ముడిపెట్టి, వాస్తవాలను వక్రీకరించి ప్రచారం చేయడం ఏ రకమైన రాజకీయ సంస్కృతి? అని మంత్రి ప్రశ్నించారు.

వైశ్యుల పేర్లను రాజకీయ వివాదాల్లోకి లాగి వారి ఓట్లను పొందాలని చూడటం రాజకీయ రాక్షస క్రీడ అని సత్యకుమార్ యాదవ్ దుయ్యబట్టారు. విజయవాడలో చేనేత కార్మికుడిని కిడ్నాప్ చేసి కొట్టిన ఘటనపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ సొంత జిల్లాలోని ప్రొద్దుటూరులో చేనేత కార్మికుడిని హత్య చేసింది ఎవరో ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఘటనలకు సమాధానం చెప్పకుండా ఇప్పుడు కులాల పేరుతో సమాజంలో చీలికలు తెచ్చే ప్రయత్నం చేయడం ఏమిటని నిలదీశారు. వైశ్యులు రాజకీయ పార్టీల చేతిలో పావులు కాదని, తమకు నచ్చిన నాయకుడిని, పార్టీని స్వేచ్ఛగా ఎంచుకునే హక్కు వారికుందని స్పష్టం చేశారు. వైశ్యులు కులమతాలకు అతీతంగా ఆలోచించి తమ మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. విజయవాడతో పాటు అనంతపురంలోనూ వైశ్య వర్గం నుంచి తమకు విశేష మద్దతు ఉందని, ఆయా ప్రాంతాల్లో సుమారు 90 శాతం మంది వైశ్య ఓటర్లు తమకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం కూడా వైశ్య వర్గ ప్రతినిధులు తమ మద్దతును స్పష్టంగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాంటి వర్గాన్ని రాజకీయ వివాదాల్లోకి లాగి, కులాల మధ్య అపోహలు సృష్టించి ఓట్లు పొందాలనుకోవడం జగన్ మానుకోవాలని హితవు పలికారు.

బాధిత విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

అమరావతి, అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై రంపంతో దాడి చేసిన ఘటనను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా ఖండించారు. ఘటనపై స్పందించిన ఆమె బాధిత విద్యార్థిని తల్లితో ఫోనులో మాట్లాడి ధైర్యం చెప్పారు. విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ రాప్తాడులో చోటుచేసుకున్న ఘటన అత్యంత దురదృష్టకరమని, పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థినిపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

బాధిత విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎస్పీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. విద్యార్థిని త్వరగా కోలుకుని తిరిగి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, బాలికల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీపడబోదని, ఇలాంటి దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

రైతులంతా అప్రమత్తంగా ఉండాలి

అమరావతి, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి తుఫానుగా మారే అవకాశమున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం నవంబర్ 2వ తేదీ సాయంత్రానికి తుఫాను ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపించే అవకాశం ఉందని, నవంబర్ 2, 3 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాల రైతులు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. భారీ వర్షాల వల్ల పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వరి, పత్తి, మిర్చి, ఉద్యాన పంటల పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలను సిద్ధం చేసుకోవాలని, కోతలు పూర్తయిన పంట ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించి తడవకుండా కాపాడుకోవాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు పంట కోతలు, పురుగుమందుల పిచికారీ, ఎరువుల వినియోగాన్ని వాయిదా వేసుకోవాలని సూచించారు. బలమైన గాలులు, పిడుగులు పడే సమయంలో రైతులు పొలాల్లోకి వెళ్లవద్దని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా వాతావరణ శాఖ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులు రైతులకు అన్ని విధాలా అండగా నిలవాలని మంత్రి స్పష్టం చేశారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో అందుబాటులో ఉంటూ పంటల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకొని పంట నష్టాన్ని తగ్గించే సాంకేతిక సూచనలు అందించాలని, అవసరమైన విత్తనాలు, ఇతర వ్యవసాయ ఉత్పాదకాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

వర్షాల ప్రభావంతో ఎదురయ్యే సమస్యలపై వెంటనే స్పందిం చాలని, రైతుల నుంచి అందే సమాచారాన్ని ఎప్పట ికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించాలని సూచిం చారు. ఇటీవల తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు మరోసారి వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు.

మనమిత్ర ఆలోచన అద్భుతం

7.23 కోట్ల మంది మొబైల్ వినియోగదారులకు నిరంతరం తుపాన్‌కు సంబంధించి హెచ్చరికలు జారీ చేశాం. తుపాన్ తీరం దాటే సమయంలో ప్రజలు ఎవ్వరూ కూడా తమ ఇళ్ల నుంచి బయటకు రాకుండా చేయడంతో పాటు రహదారులపై వాహనాల రాకపోకలను నిలిపేశాం, తద్వారా ప్రాణ నష్టం పెద్దగా వాటిల్లకుండా చేయగలిగాం. తుపాన్ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి వివిధశాఖల మధ్య సమన్వయంతో పనిచేసేలా ఆర్టీజీఎస్ నుంచి పర్యవేక్షించాం. వివిధ శాఖలు తుపాను సహాయ చర్యలు చేపట్టడానికి జిల్లా, మండల స్థాయిలో 3,455 కంట్రోలు రూములు ఏర్పాటు చేసుకున్నాయి, 3,918 నోడల్ అధికారులను నియమించాం. 2,199 తుపాన్ షెల్టర్లను 20 జిల్లాలో ఏర్పాటు చేశాం. 34,716 మందిని ఈ షెల్టర్లకు తరలించాం. సహాయక చర్యల కోసం 16 ఎన్డీఆర్ ఎఫ్, 11 ఎస్డీఆర్ ఎఫ్ బృందాలను 14 జిల్లాలకు తరలించాం, అత్యవసర వైద్య సేవల కోసం 1,355 అంబులెన్సు వాహనాలను సిద్ధం చేసి ఉంచాం, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 3,012 మంది గర్భిణిలను ఆసుపత్రులకు తరలించాం. తుపాన్ సమయంలో ప్రజలకు ఎక్కడైనా సమస్యలు ఎదురైతే అత్యవసర సాయం కోసం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆ సమస్యలను ప్రభుత్వానికి షేర్ చేసే సదుపాయం కల్పించాం. వచ్చిన సమస్యలను వచ్చినట్లే పరిష్కరించాం. మనమిత్ర ద్వారా వచ్చిన అర్నబ్ తుపాన్ సంబంధిత సమస్యల్లో 95 శాతానికిపైగా పరిష్కరించగలిగాం. మత్స్యకారులెవ్వరూ కూడా చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్లకుండా ముందస్తుగానే నిలువరించగలిగాం. మత్స్యకారులకు చెందిన 30,043 ఫిషింగ్ బోట్లు రేవులకే పరిమితమయ్యేలా చేశామని ఆర్టీజీఎస్ అధికారులు నివేదించారు.

రూ.4,764 కోట్ల నష్టం:

అర్నబ్ తుపాన్ వల్ల రాష్ట్రంలో రూ.4,764 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు అధికారులు కేంద్ర బృందానికి తెలిపారు. 4.63 లక్షల మంది రైతులకు చెందిన 3.52 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 23,383 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. 2,491 కిలోమీటర్ల మేర రాష్ట్ర ప్రధాన రహదార్లు దెబ్బతిన్నాయని అధికారులు చెప్పారు. 7,382 ఇళ్లు దెబ్బతిన్నాయి.

రాష్ట్రానికి మరో తుపాను
దృష్ట్యా ముందస్తు చర్యలు

రాష్ట్రంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, అర్నబ్ తుపాను విధ్వంసం అనంతరం చేపడుతున్న పునరుద్ధరణ పనులపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గమనాన్ని ఉపగ్రహ చిత్రాలు, డాప్లర్ రాడార్ల ద్వారా ప్రతి ఆరు గంటలకు ఓసారి అంచనా వేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమర్థ నీటి నిర్వహణ ద్వారా వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు ఉన్న అవకాశాలను కూడా గుర్తించి తగిన ప్రణాళిక చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.విద్యుత్ అంతరాయం ఏర్పడినా మొబైల్ నెట్‌వర్క్ పనిచేసేలా అన్ని మండల కేంద్రాల్లో డీజిల్ జనరేటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని బీఎస్ఎన్ఎల్ 4,500 టవర్లతో పాటు ఇతర టెలికాం నెట్‌వర్క్‌లకు నిరంతర విద్యుత్ అందించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ అవకాశాలను కూడా పరిశీలించాలని చెప్పారు. అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో 7 వేల మంది సిబ్బంది, 400 యంత్రాలతో విద్యుత్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. వీటిని వేగంగా పూర్తి చేసి అన్ని గృహాలకు విద్యుత్ సరఫరా అందించాలని సీఎం ఆదేశించారు. తుఫాను సమయంలో దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సీఎం ఆదేశించారు. కాకినాడ వద్ద ప్రొటెక్షన్ వాల్‌ను పునరుద్ధరించాలన్నారు. నరసాపురం, కాట్రేనికోన ప్రాంతాల్లో కాలువల పూడిక తొలగించాలని సూచించారు. కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో నీరు దిగువ ప్రాంతాలకు సజావుగా వెళ్లేలా డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. భవిష్యత్తులో రోడ్లు, కాలువలు ముంపునకు గురికాకుండా ప్రత్యేక ఎస్ఓపీ రూపొందించాలని ఆదేశించారు.

రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్.
భూములను కాపాడిందే బీఆర్ఎస్ : మాజీ మంత్రి హరీష్‌రావు

మియాపూర్ భూముల విషయంపై సుప్రీం కోర్టు జడ్జిమెంట్ కాపీ కూడా ఇంకా రాకముందే ఆ భూములను అమ్ముకోవాలనే ఆతృత సీఎంలో కనిపించిందని ఆరోపించారు.

కేసీఆర్ సీఎం అయ్యాక వైద్యనాథన్ అనే సీనియర్ అడ్వకేట్‌ను నియమించి భూములు ప్రభుత్వానికి దక్కేలా న్యాయపోరాటం చేసి కాపాడారని గుర్తు చేశారు. మంచిరేవులలో 142 ఎకరాలు కాపాడామని గొప్పలు చెప్పుకుంటే కాంగ్రెస్ ఆ భూములు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేలా ప్రయత్నించిందని పేర్కొన్నారు.మంచిరేవుల్లోని 10 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని విమర్శించారు. భూపాలపల్లి భూములు, హయాత్‌నగర్‌లోని భూములను కాపాడేందుకు బీఆర్ఎస్ అన్నిరకాలుగా కాపాడిందని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లను రేవంత్ రెడ్డి అప్పుగా తెచ్చుకున్నారని వెల్లడించారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

అమరావతి,పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. ప్రతి ఓటరు ఎలాంటి భయం, ఒత్తిడికి తావులేకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించడమే రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. శనివారం విజయవాడలోని ఆర్ అండ్ బీ భవన్ లో గల రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన వివరాలు వెల్లడించారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి గత మూడు, నాలుగు నెలలుగా వివిధ స్థాయిల్లో అనేక సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు నిరంతరం పర్యవేక్షణ చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించామని చెప్పారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడం తమ మొదటి ప్రాధాన్యత అని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరుకుని స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే తగిన శిక్షణ అందించినట్లు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని స్థాయిల్లో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్ల వివరాలు:

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు కలిపి 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నోటిపై చేసినట్లు కమిషనర్ తెలిపారు.

వీటిలో ఏకగ్రీవంగా ఎన్నికైన స్థానాలను మినహాయించి, 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలతో కలిపి మొత్తం 92 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికలు జరగనున్నాయని వివరించారు.

మొత్తం 3,942 వార్డులకు గాను 756 వార్డుల్లో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్లలో 118 మంది, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో 638 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో 17 మంది చైర్‌పర్సన్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

ర్యాపిడోలో బంగారం పంపిస్తే..
ఆభరణాలతో ఉడాయించిన డ్రైవర్!

ర్యాపిడోలో బైక్ పార్సిల్ బుక్ చేసి బంగారు ఆభరణాలు పంపించాలనుకున్న ఓ వ్యక్తికి ఊహించని షాక్ తగిలింది. పార్సిల్‌ను గమ్యస్థానానికి చేర్చాల్సిన డెలివరీ డ్రైవర్.. అందులోని రూ.62,383 విలువైన బంగారు ఆభరణాలతోనే ఉడాయించాడు. దానికంటే ముందు పెట్రోల్ ఖర్చులకు డబ్బులు కావాలని అదనంగా రూ.100 వసూలు చేసి మరీ వెళ్లాడు. కానీ ఎంత సమయమైనా పార్సిల్ అందకపోవడంతో కంగారుపడి ఫోన్ చేయగా.. బాధితుడి నంబర్‌ను బ్లాక్ చేశాడు. ఈ వింత ఘటన హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో వెలుగుచూసింది.దత్త ప్రసాద్ నల్లపాటి అనే వ్యక్తి బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2లోని వివో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. నాగోల్‌లోని తన బంధువుల ఇంటికి బంగారు ఆభరణాలు పంపించాలని అనుకున్నాడు. రూ.62,383 విలువైన బంగారపు ఉంగరాలు, గాజులను ఒక పార్సిల్‌లో ప్యాక్ చేశాడు. వాటిని పంపించేందుకు ర్యాపిడో పార్సిల్ సర్వీస్‌ను బుక్ చేశాడు. అనంతరం బంగారం ఉన్న పార్సిల్‌ను ర్యాపిడో డ్రైవర్‌కు ఇవ్వాలని సూచించాడు. ఇక కార్యాలయానికి వచ్చిన ర్యాపిడో డ్రైవర్ గీతిమెట్టు మురళికి సెక్యూరిటీ గార్డు పార్సిల్ అందజేశాడు.సందర్భంగా పార్సిల్‌ను తీసుకున్న ర్యాపిడో డ్రైవర్.. పెట్రోల్ ఖర్చుల కోసం అదనంగా రూ.100 ఇవ్వాలని అడిగాడు

ఇదే విషయం సెక్యూరిటీ గార్డు చెప్పడంతో ర్యాపిడో డ్రైవర్‌కు దత్త ప్రసాద్ రూ.100 ఫోన్ పే చేశాడు. దీంతో ర్యాపిడో డ్రైవర్ పార్సిల్ తీసుకుని అక్కడి నుంచి బయల్దేరాడు. కాసేపటికి డ్రైవర్‌కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. అనుమానం వచ్చి నాగోల్‌లోని బంధువులకు కాల్ చేయగా.. తమకు ఇంకా పార్సిల్ అందలేదని చెప్పారు. కంగారుగా మళ్లీ ర్యాపిడో డ్రైవర్‌కు కాల్ చేయగా.. దత్త ప్రసాద్ ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశాడు. మోసపోయానని గ్రహించిన దత్త ప్రసాద్ వెంటనే.. ర్యాపిడో కస్టమర్ కేర్‌ను సంప్రదించాడు.

మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి

● ఆర్నాబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

● నేత కార్మికులు, సముద్ర మత్స్యకారులకు 50 కేజీలు, పునరావాస కేంద్రాల్లోని బాధితులకు 10 కేజీల బియ్యం పంపిణీ

● జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్

అమలాపురం, అక్టోబరు 31 (సత్య దీపిక ఉదయం విలేకరి) : ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో ఏర్పడిన అంతరాయాలను తొలగించి, సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తుఫాన్ అనంతర పునరుద్ధరణ పనులు, విద్యుత్ సరఫరా, విద్యా, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పన, బాధితులకు నిత్యావసరాల పంపిణీపై సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ఎటువంటి విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించే పనులను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. అమలాపురం పట్టణ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన 150 విద్యుత్ స్తంభాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.
విద్యుత్ శాఖ అధికారులు జిల్లాలో డివిజన్, మండల స్థాయిలో సుమారు 60 శాతం పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని వివరించగా, మిగిలిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల పునరుద్ధరణకు ప్రాధాన్యత

తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను తక్షణమే పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కేంద్రాల పరిసరాల్లో పడిపోయిన చెట్లను తొలగించి, రోగులకు, ముఖ్యంగా గర్భిణులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఆరోగ్య కేంద్రాల మరమ్మతులను పంచాయతీరాజ్ శాఖతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 1,300 పాఠశాలల్లో సుమారు 300 పాఠశాలలకు ప్రధాన మరమ్మతులు అవసరమని విద్యాశాఖ అధికారులు వివరించగా, సంబంధిత సైట్ ఇంజినీర్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. అందుబాటులో ఉన్న పాఠశాల నిధులు, వెండర్ల వివరాలను సేకరించి, పంచాయతీరాజ్ శాఖ ఈఈతో సమన్వయం చేసుకుంటూ మరమ్మతులు పూర్తి చేయాలన్నారు.

భద్రతా తనిఖీలు పూర్తయిన తర్వాతే పాఠశాలలు తెరవాలి

తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పాఠశాల భవనాల భద్రతను క్షుణ్ణంగా పరిశీలించి, సేఫ్టీ ఆడిట్ పూర్తయిన తర్వాతే పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని అధికారులకు సూచించారు.రోడ్లపై పడిపోయిన చెట్ల తొలగింపు, నష్టాలపై నివేదికలుగ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పడిపోయిన చెట్లు, శిథిలాలను తొలగించి పారిశుధ్య



పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. పంచాయతీ సిబ్బంది సహకారంతో రెండు, మూడు రోజుల్లో పరిశుభ్రత పనులు పూర్తి చేయాలని సూచించారు.

తుఫాన్ కారణంగా పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ల వివరాలను మండలాల వారీగా సేకరించి సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఇందుకోసం ఎంపీడీవోలతో సమన్వయం చేసుకుని నష్టాల వివరాలను త్వరితగతిన సేకరించాలని సూచించారు.

బాధితులకు బియ్యం పంపిణీఓ

ఆర్నాబ్ తుఫాన్ కారణంగా ప్రభావితమైన ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సముద్ర తీర ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు, నేత కార్మికులకు ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యం, పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులకు ఒక్కొక్కరికి 10 కేజీల బియ్యం పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హులైన బాధితులకు సహాయ సామగ్రి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కే.జె పురం గ్రామ సమగ్ర అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించండి

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థుల విజయంతో గ్రామాల అభివృద్ధికి మరింత అవకాశం

జడ్పీటిసి అభ్యర్థి పుప్పాల లక్ష్మీ నారాయణ

అనకాపల్లి అక్టోబర్ :31
(సత్యదీపిక ఉదయం బ్యూరో)
మాడుగుల మండలం మేజర్ పంచాయతీ కస్పా జగన్నాధపురం సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కూటమి జడ్పీటీసీ పుప్పాల లక్ష్మి నారాయణ. ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మాడుగుల మండలం కే.జె పురం గ్రామంలో శనివారం కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ పుప్పాల లక్ష్మి నారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు అండగా



నిలవడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.
పేదల వైద్యానికి ఆర్థిక భరోసా
ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాబోయే రెండున్నరేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించి, ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చని వివరించారు.
కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు
స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలపరిచిన మాడుగుల మండల జెడ్పీటీసీ అభ్యర్థి, పుప్పాల లక్ష్మి నారాయణ సైకిల్ గుర్తుపై, ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న జనసేన తరుపున రాపెటి రాజశేఖర్ నాయుడు గాజు గ్లాస్. కర్రి నాగమణి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని జడ్పీటీసీ. ఏఎంసీ చైర్మన్ ప్రజలను కోరారు. కూటమి అభ్యర్థులకు ప్రజల ఆశీస్సులు అందించి, నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రామంలో ప్రచారానికి వచ్చిన జడ్పీటీసీ అభ్యర్థి పుప్పాల లక్ష్మి నారాయణ. ఏ ఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజుకు గ్రామస్తులు, మహిళలు హారతులు పట్టి, పూలు చల్లుతూ ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రజలను పలకరిస్తూ, కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కూటమి నేతలు ఓటర్లను అభ్యర్థించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ మండలం క్లస్టర్ ఇంచార్జి బిశెట్టి విజయలక్ష్మి. రాపెటి జోగినాయుడు.
కాళ్ళ నర్సింగ్ రాజు. బీజేపీ సీనియర్ నాయకులు పుట్టా రాంబాబు. మద్దలా రమణ.కోపరేట్స్ ప్రెసిడెంట్ సరగడం ఆదిబాబు కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయండి

● అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ వైసిపి అరాచకానికి కేరాఫ్ అడ్రస్ కూటమి
● ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసిన ఘనత వైసీపీ పార్టీది
● మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దర్భ గూడెం గ్రామంలో
● వైసీపీ సీనియర్ నాయకులు కొల్లూరి రాంబాబు తో
● కలిసి స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం
● వైసిపి నాయకుల ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వార్ వన్ సైడ్ అంటున్న ప్రజలు

జీలుగుమిల్లి అక్టోబరు 31:-
(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)
జీలుగుమిల్లి మండలంలో జడ్పీటీసీ కోర్స సూరమ్మ ఎంపీటీసీ అభ్యర్థి సున్నం ఉషారాణి మండలంలో ఉన్న తొమ్మిది ఎంపీటీసీ స్థానాలను జడ్పిటిసి స్థానాన్ని గెల్చుకోవడం ఖాయమని మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు సీనియర్ వైసీపీ నాయకులు కొల్లూరి రాంబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం దర్భ గూడెం పంచాయతీ భూలక్ష్మి పేటలో సున్నం ఉషారాణి విజయం కోసం నాయకులతో కార్యకర్తలతో యువకులతో మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు మీ అమూల్యమైన రెండు ఓట్లను ఒకటి ఎంపీటీసీ అభ్యర్థికి మరొకటి జడ్పిటిసి అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గత రెండున్నర సంవత్సరాల నుండి కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూ వస్తున్నారని హామీలు ఇవ్వడమే తప్ప హామీలు నెరవేర్చలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని సామాన్య మనిషి కుటుంబాన్ని పోషించుకోవడానికి నిత్యావసర సరుకులను అధిక రేట్లతో కొని అనేక ఇబ్బందులు ఈ కూటమి ప్రభుత్వంలో ఎదుర్కొంటున్నారని బాలరాజు అన్నారు.ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నారని అటువంటి కూటమి పార్టీకి ఓట్లు వేసి అధికారంలో కూర్చోబెడితే దోచుకుని దాచుకుంటారే తప్ప ప్రజలకు మేలు చేసేది ఏమీ లేదని నాయకులు అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబం ఆనందంగా తీసుకుందని,
పల్లెల్లో సీసీ రహదారులు, డ్రైనేజీలు, గ్రామ సచివాలయాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని విలేజ్ హెల్త్ క్లినిక్లు నిర్మాణం శరవేగంగా పూర్తి చేయడం జరిగిందని వైసీపీ ప్రభుత్వం జగనన్న హయాంలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందిందని ప్రజలు హర్షం వ్యక్తం



చేశారు. యువత భవిష్యత్తు బాగుండాలి అంటే మరలా మరలా వైసిపి అధికారంలోకి రావాలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వైసిపి అభ్యర్థుల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ వైసిపి అయితే, అరాచకానికి కేరాఫ్ అడ్రస్ కూటమి అని నాయకులు మాట్లాడారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలియజేశారు. వైసీపీ మండల అధ్యక్షులు చందా ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థులు నూటికి నూరు శాతం విజయం సాధిస్తారని అన్నారు. ఈ ప్రచారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ అభ్యర్థి అంపోరు రాజేశ్వరి ప్రచారం



తాళ్లపూడి 31 అక్టోబర్ సత్యదీపిక ఉదయం:- తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో జనసేన పార్టీ అభ్యర్థిగా అంపోలు శివ సతీమణి అంపోలు రాజేశ్వరి జనసేన సీనియర్ నాయకులు సంగాటి అఖిల్ రామ్ అధ్యక్షతన ఎంపీటీసీగా బరిలో నిలిచారు ఈ మేరకు జనసేన పార్టీ పెద్దలు మహిళలు యువత ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ తమ గుర్తు కొబ్బరికాయ అని ప్రచారం చేస్తూ జనసేనకి తమ ఓటు వేయమని అభ్యర్థిస్తున్నారు.

మామిడిపల్లిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం



పలాస, అక్టోబర్ 31 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్):
పలాస మండలం బొడ్డపాడు ప్రాదేశిక పరిధిలోని బొడ్డపాడు పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి బమ్మిడి దుర్యోధనరావు, ఎంపీటీసీ అభ్యర్థి బుడత ధనరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుంటూ ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన అభ్యర్థులు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ప్రజలతో మమేకమవుతూ వారి ఆదరాభిమానాలను పొందేందుకు ప్రయత్నించారు.
గ్రామంలోని ప్రతి ఓటరును కలుసుకుంటూ తమ అభ్యర్థిత్వాన్ని పరిచయం చేసుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలాస వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి అక్టోబర్ 31:- (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) మండలంలోని అంకన్నగూడెం కూటమి ఎంపీటీసీ అభ్యర్థి జమ్మి గోపి గెలుపు కోసం శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచార రథంతో గ్రామంలోని వీధివీధినా పర్యటిస్తూ, కూటమి అభ్యర్థి జమ్మి గోపిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల గుర్తు గాజు గ్లాసుపై ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం రాచన్నగూడెం లో కూటమి ఎంపీటీసీ అభ్యర్థిని వెన్నెం మాధవిని గెలిపించే లక్ష్యంతో స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. వెన్నెం మాధవి విజయానికి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, కూటమి నాయకులు మడివి నారాయణ, అశోక్, గోపి, మాడే రాజు, వెట్టి సింగరాజు, సోయం శేఖర్, సోయం ప్రకాష్, మోహన్, వీరంకి పాపారావు, గొడుగుల కిరణ్, కొప్పుల కార్తీక్, కుమ్మరపల్లి జరుష్ శ్రీను, వనమా వెంకటేశ్వరరావు, వనమా రాజేష్, దాము, ఉదయ్, సంకురుడు తదితరులు పాల్గొన్నారు.

‘కింగ్’ ఓవర్సీస్ హక్కులు రూ.175 కోట్లు..

భారతీయ సినిమా చరిత్రలోనే సరికొత్త రికార్డు!



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం ‘కింగ్’పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ‘వార్’, ‘పఠాన్’ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన సిద్ధార్థ్ ఆనంద్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ వెండితెరకు కథానాయికగా పరిచయం కానుండటం మరో ప్రత్యేకత. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓవర్సీస్ హక్కుల ఒప్పందం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ సినీ వార్తా సంస్థ పింక్‌విల్లా ప్రత్యేక కథనం ప్రకారం.. ‘కింగ్’ విదేశీ పంపిణీ హక్కులను ఫార్స్ ఫిల్మ్స్ ఏకంగా రూ.175 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం.

భారతీయ సినిమా చరిత్రలో విదేశీ హక్కుల కోసం ఇంత భారీ మొత్తం చెల్లించడం ఇదే తొలిసారి అని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఈ ఒప్పందం కనీస హామీ (మినిమమ్ గ్యారెంటీ) పద్ధతిలో జరిగినట్లు కథనం పేర్కొంది. సాధారణంగా సినిమా విడుదలకు ముందే పంపిణీదారులు నిర్మాతలకు ఒక నిర్దిష్ట మొత్తాన్ని చెల్లించి హక్కులు కొనుగోలు చేస్తారు. సినిమా వసూళ్లు ఎలా ఉన్నా ఒప్పందంలో పేర్కొన్న కనీస మొత్తాన్ని నిర్మాతలకు అందించే విధానాన్నే కనీస హామీ ఒప్పందంగా పరిగణిస్తారు. బాలీవుడ్ సినిమాల విషయంలో ఇలాంటి భారీ మొత్తంతో ఒప్పందం జరగడం చాలా అరుదు. ఇప్పటివరకు ఏ భారతీయ సినిమాకూ కనీస హామీ ప్రాతిపదికన రూ.100 కోట్లకు మించి విదేశీ హక్కుల ఒప్పందం కుదరలేదని ఈ నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ‘కింగ్’ కోసం రూ.175 కోట్ల ఒప్పందం కుదిరిందన్న వార్త ఆసక్తిని పెంచుతోంది.

మొదట ఈ సినిమాను విదేశాల్లో యశ్ రాజ్ ఫిల్మ్స్ విడుదల చేయనున్నట్లు ప్రచారం జరిగింది. అయితే తాజాగా పంపిణీ హక్కుల ఒప్పందం ఫార్స్ ఫిల్మ్స్ చేతికి మారినట్లు తెలుస్తోంది. ఈ భారీ ఒప్పందం నిజమైతే విదేశీ మార్కెట్‌లో షారుఖ్ ఖాన్‌కు ఉన్న క్రేజ్‌కు ఇది మరో నిదర్శనంగా నిలవనుంది.

సినిమా న్యూస్

వెకేషన్ మూడ్‌లో ప్రగ్యా జైస్వాల్..

అదిరిపోయిన అవుట్‌డోర్ ఫొటోషూట్!



రాజకు మారి శూర్పణఖ



నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యం ‘రామాయణ’ ఫ్రాంచైజీలోని తొలిభాగం నవంబర్ 5న హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే. సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్న ఈ పౌరాణిక ఇతిహాసం కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దాదాపుగా నాలుగు వేల కోట్ల నిర్మాణ వ్యయంతో నమిత్ మల్హోత్రా రెండు భాగాలుగా నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజీలో రావణుడిగా కన్నడ అగ్ర హీరో యశ్ నటిస్తుండగా, మండోదరిగా కాజల్ అగర్వాల్, హనుమంతుడిగా సన్నిడియోల్, శూర్పణఖ పాత్రను రకుల్ ప్రీత్‌సింగ్ పోషిస్తున్న విషయం తెలిసిందే.

సన్నీ లియోన్ సూపర్ మామ్ స్టంట్!



సన్నీ లియోన్ సూపర్ మామ్ స్టంట్! గ్లామర్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ నటి సన్నీ లియోన్ తెరపై ఎంత బోల్డ్‌గా గ్లామరస్‌గా కనిపిస్తారో? నిజ జీవితంలో మాత్రం అంకితభావం గల మంచి తల్లి. పిల్లల పట్ల సన్ని చూపించే ప్రేమ, వారి సంతోషం కోసం చేసే ప్రయత్నాలు ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తుంటాయి. తాజాగా హలోవీన్ పండుగను పురస్కరించుకుని సన్నీ లియోన్ నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకలకు సంబంధించిన ఆసక్తికర విశేషాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాధారణంగా ప్రముఖులు పెద్ద పెద్ద క్లబ్‌లలో లేదా కాస్టీ హోటళ్లలో పార్టీలు చేసుకోవడానికి ఇష్టపడతారు. కానీ సన్నీ లియోన్ మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా ఆలోచించారు. ూశ్రీంశీ =ఘఎ – ఎన్టీఆర్ డ్రాగన్.. నీల్ పాత ఫార్ములా మారుతోందా? తాజా ఇంటర్వ్యూలో సన్నీ లియోన్ మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ పిల్లలతో కలిసి ఇంటివద్దే పండుగలను జరుపుకోవడానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఈ ఏడాది హలోవీన్ సందర్భంగా పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక స్కేర్‌ఫెస్ట్ పార్టీని హోస్ట్ చేసినట్లు వెల్లడించారు. పిల్లలని భయపెట్టే దెయ్యాల వేషాలు.. భయానక వాతావరణం.. విచిత్రమైన మాస్క్‌లు ..ప్రత్యేకమైన డెకరేషన్‌తో ఇల్లును ఒక హంటెడ్ హౌస్‌లా మార్చేసినట్లు సంతోషంగా పంచుకున్నారు. ూశ్రీంశీ =ఘఎ – ××ఖీూ 2026 విజేతలు వీరే.. అత్యధిక అవార్డులతో ‘ధురంధర్’ సెన్సేషన్! ూఎజవతీఅంవఎవత్ ముఖ్యంగా ఈ వేడుకల కోసం తన పిల్లలతో కలిసి కూర్చుని స్వయంగా కాస్ట్యూమ్స్ డిజైన్ చేయడం.. ఇంటిని అలంకరించడం వంటి పనులలో సన్ని ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారట. సెలబ్రిటీ హోదాను పక్కన పెట్టి సాధారణ తల్లిలా ముగ్గురు పిల్లలు నిషా కౌర్, అషర్, నోవా లతో కలిసి చేసిన హలోవీన్ హంగామా ఎంతో మధురమైన అనుభూతిని మిగిల్చిందని తెలిపారు. పిల్లల ముఖంలో చిరునవ్వు చూడటం కంటే తనకు ఏదీ ఎక్కువ కాదని.. పండుగలు కేవలం ఎంజాయ్ చేయడానికి మాత్రమే కాకుండా పిల్లలతో గడిపే అరుదైన క్షణాలని అభివర్ణించారు. ూశ్రీంశీ =ఘఎ – అల్లా వయొలెన్స్.. ఇంట్రెస్ట్ లేదు బాస్ బిజీ షెడ్యూల్స్ మధ్య షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా? మాతృత్వానికి ..కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే సన్నీ లియోన్ తీరు ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. గ్లామరస్ స్టార్‌గా కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తూనే.. మరోవైపు చక్కటి కుటుంబ జీవితాన్ని నిర్వహిస్తున్న తీరు సన్ని వ్యక్తిత్వంలోని మరో కోణాన్ని ఆవిష్కరిస్తోంది. పిల్లల ఆనందం కోసం ఇంట్లోనే అద్భుతమైన స్కేర్‌ఫెస్ట్ పార్టీని నిర్వహించి సన్నీ లియోన్ మరోసారి సూపర్ మామ్ అని నిరూపించుకున్నారు.

ఎన్టీఆర్ డ్రాగన్..

నీల్ పాత ఫార్ములా మారుతోందా?



ఎన్టీఆర్ డ్రాగన్.. నీల్ పాత ఫార్ములా మారుతోందా? ప్రశాంత్ నీల్ సినిమా అంటే ప్రేక్షకులకు కొన్ని అంచనాలు ఉంటాయి. హీరోను భారీగా చూపించడం, పవర్‌ఫుల్ యాక్షన్ సీన్స్, థియేటర్ దద్దరిల్లే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్.. ఇవన్నీ ఆయన సినిమాల్లో కనిపిస్తాయి. కేజీఎఫ్‌తో మొదలైన ఈ స్టైల్ సలార్‌లోనూ కొనసాగింది. ఇప్పుడు ఎన్టీఆర్‌తో చేస్తున్న డ్రాగన్ విషయంలో మాత్రం నీల్ ఏమైనా మార్పులు చేస్తున్నారా అనే సందేహం కలుగుతోంది. అందుకు కారణం ఈ సినిమా సంగీతం విషయంలో వినిపిస్తున్న ఓ కొత్త టాక్ వైరల్ అవుతోంది. అవార్డులతో ‘ధురంధర్’ సెన్సేషన్! డ్రాగన్‌కు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే. కేజీఎఫ్, సలార్ సినిమాల్లో నీల్ చూపించిన హీరోయిజానికి బస్రూర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎంతగా ఉపయోగపడిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి కాంబినేషన్‌లోకి ఇప్పుడు మరో సంగీత దర్శకుడు శశ్వత్ సచ్‌దేవ్ పేరు వినిపిస్తోంది. ధురంధర్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న శశ్వత్ కూడా డ్రాగన్ కోసం పనిచేయబోతున్నారనే ప్రచారం మొదలైంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాలేదు.కేవలం సన్నివేశానికి తోడుగా ఉండదు. హీరో ఎంట్రీ నుంచి యాక్షన్ ఎపిసోడ్స్ వరకు చాలా చోట్ల బ్యాక్‌గ్రౌండ్ స్కోరే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

ముంపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ...ఎమ్మెల్యే గోరంట్ల.

కడియం ప్రతినిధి,అక్టోబర్31,సత్య దీపిక ఉదయం :

కడియం మండలం లోని పొట్టిలంక గ్రామ ప్రజలను ఏళ్లుగా వేధిస్తున్న మురుగునీరు , వర్షపు నీరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి హామీ ఇచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పొట్టిలంక గ్రామంలో జడ్పీటీసీ అభ్యర్థి రత్నం మహేశ్వరి , ఎంపీపీ అభ్యర్థిని బోడపాటి పుణ్యవతి , గ్రామ ఎంపీటీసీ అభ్యర్థి కామిరెడ్డి సతీష్ తదితర కూటమి



నాయకులతో కలిసి ఎమ్మెల్యే గోరంట్ల పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన సమస్యల గూర్చి ప్రస్తావిస్తూ , రెండు జిల్లాలకు సరిహద్దు గ్రామంగా పొట్టిలంక ఉన్నందున ఇప్పటికే రెండు జిల్లాల కలెక్టర్లతో చర్చలు జరిపామని, త్వరలోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి అయితే, అరాచకానికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ అని విమర్శించారు. అనంతరం వీరవరం, దామిరెడ్డిపల్లి గ్రామాల్లోనూ ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్, మార్గాని సత్యనారాయణ, గట్టి నర్సయ్య , రత్నం అయ్యప్ప, బోడపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకే పట్టంకట్టండి - పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, టీడీపీ ఇన్‌చార్జి మోకా ఆనంద్ సాగర్

పి.గన్నవరం, అక్టోబర్ 31 ,సత్య దీపిక ఉదయం :

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. పి.గన్నవరం మండలంలో కూటమి జెడ్పీటీసీ అభ్యర్థి



యర్ల సుబ్బలక్ష్మి మరియు కూటమి తరపున పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు కోసం శనివారం టీడీపీ ఇన్‌చార్జి మోకా ఆనంద్ సాగర్‌తో కలిసి అయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఎంతో అద్భుతంగా జరుగుతుందని అలాగే ఆరు గ్యారంటీలు అమలు చేసి నిరూపించామని అన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు మరోవైపు అభివృద్ధి జోడెద్దుల బండిగా పాలన సాగిస్తుందని ఈ అభివృద్ధిని స్వాగతిస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కోరారు. మరోవైపు కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని పి.గన్నవరం టీడీపీ ఇన్‌చార్జి మోకా ఆనంద్ సాగర్ కోరారు. కూటమి బలపరచిన జెడ్పీటీసీ అభ్యర్థి యర్ల సుబ్బలక్ష్మితోపాటు ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతీ కార్యకర్త పనిచేయాలని టీడీపీ ఇన్‌చార్జి మోకా ఆనంద్ సాగర్ పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ప్రచారం కుందాలపల్లి, నరేంద్రపురం, బెల్లంపూడి, ఊడిమూడి, గంటి పెదపూడి, యర్రంశెట్టి వారి పాలెం వరకు సాగింది. ఈ ఎన్నికల ప్రచారంలో ప్రజలు, కూటమి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్లేతో బొమ్మల తయారీపై విద్యార్థులకు శిక్షణ

పెంచికల్‌పేట్, సత్యదీపిక ఉదయం :

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసి, కళాత్మక ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో పెంచికల్‌పేట్‌లోని



జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోరస్ కంపెనీకి చెందిన ప్రముఖ కళాకారుడు, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత రూపం నంది విద్యార్థులకు క్లేతో వివిధ రకాల బొమ్మలను తయారుచేసే విధానాన్ని స్వయంగా ప్రదర్శిస్తూ శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొని రకరకాల బొమ్మలను తయారుచేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు నైపుణ్యాలను వెలికితీసేందుకు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఇన్‌చార్జి ఉపాధ్యాయురాలు భాగ్యశ్రీతో పాటు ఉపాధ్యాయ బృందం భాష,సంతోష్,భారతి, ఉజ్వల, ఆత్మారాం, నాగరాణి, ఈశ్వరరావు, సమ్మయ్య పాల్గొన్నారు.







రామాయణ కథ-శుద్ధ పరబ్రహ్మ స్వరూప సాక్షాత్కారసాధన సోపానములు

(గత సంచిక తరువాయి)

బాగా తాపడం చేయమని చెపాడు. అంతరార్థం ఏమనగా ఎన్ని సాధనలు చేసినా ఈ మనుకారం చావదని తిరిగి త్రిశూలంతో తిరగబడటమనగా త్రి+శూలం అనగా మూడు గుణములతో (సాత్విక, రాజస, తామస) తిరగబడింది అని అర్థం. అహం అనేది జీవా ఆశ్రయించే యుంటుంది. కావున జీవాత్మ యున్నంత వరకు గుణాలు యుంటాయి కావు సద్గురువునాశ్రయించినప్పుడే త్రిగుణాలను, తను, మన, ధనములను గురుపాదాలకు సమర్పించి నీవు లేనివాడవు అవ్వాలి. అనగా జీవాత్మను (అహంను) చంపాలి. గురుదక్షిణ ఇవ్వాలి. లి ఎప్పటికీ నీవు లేనివానిగనే యుంటూ గురువు చెప్పిన మూడు ముక్కలు మరువకుండా విరాధుడవ్వాలి. విరాధున్ని చంపాలి. కాని అహం అనేది జీవుని యొక్క జన్మ కర్మ వాసన. ననుసరించి జన్మ వచ్చి అహం తలెత్తుతుంది. కావున కర్మ వాసనలు నశిస్తే కాని, జన్మకు వచ్చే 'విత్తు' నశిస్తే కాని జన్మరహిత మవ్వదు. జన్మ యుంటే అహం యుంటుంది. అదే అహం జీవాత్మ కలిసుంటాయి అనే దానికి అంతరార్థం. కావున సాధకుడు కర్మవాసనలను నశింపుచేశాఁ దానికి తామస గుణం విడచి రాజసం, రాజసం విడిచి సాత్వికం, సాత్వికం నుండి బ్రహ్మజ్ఞా పొంది, సద్గురువు నాశ్రయించి సద్గురుకృపతో సాధించి అహం బ్రహ్మస్థితిలో కుదిరినపుడు జీవుడు తాను పరబ్రహ్మస్వరూపమే అని జ్ఞానం పొంది, అనుభవించి సచ్చిదానంద పరబ్రహ్మ స్వరూపుడౌతాడు. అప్పుడు మాత్రమే విరాధుడు (అహం, మమ) నశిస్తాడు. కాని ఆయుధములు వలన చావడు. పరమాత్మే జీవుడు. అహం అన్నా అతడే. ఈ అహమే తన స్వస్వరూపమైన పరమాత్మగా జీవునిచే భావింపబడి సద్గురుకృపతో ఆత్మైక్యాన్ని సాధించడమే ముక్తికి మార్గం. కనుక సోహం ధ్యానం సాధకునిలో నిరంతరం సాగాలి. అదే అజపాగాయత్రి రోజుకు 21,600 సార్లు జరిగేది. ఈ సాధన సాధకునిలో నిరంతరం గురుకృపతో జరిగి "అహం బ్రహ్మస్మి" అనే అనుభూతిని పొందాలి. తన స్వస్వరూపాన్ని దర్శించాలి. అంత వరకూ అహం చావదు. కావున తనను విరాధుడు గొయ్యి తీసి పూచ్చి పెట్టమని చెప్పడంలో అంతరార్థం ఏమంటే ఏ సాధనలకు (ఆయుధాలకు) నేను చావను కావున ఈ అహంను నిరంతరం గురుసేవలో, గురుకృపతో అమనస్కుడై, గురువుకు సమర్పించిన దానిని వెనక్కి తెచ్చుకుని మూడు గుణములతో రెచ్చిపోకుండా చచ్చిన వాని వలె నీవు లేకుండా పోతే అహం "అహం బ్రహ్మస్మి" స్థితిలో నిలుస్తుంది. రాళ్ళు వేసి గొయ్యి పూడ్చాలి. అనగా 'రాళ్ళు' కదలలేనివి. అనగా చలనము లేనివి. అచలమైనవి. కావున అచలుడై పరిపూర్ణత సాధించాలి అనేది గొయ్యిని రాళ్ళువేసి పూడ్చాలి అనే దానికి అంతరార్థం. రాళ్ళ వలె నీవు చలనం లేనివాడవవ్వాలి. లక్ష్మణుడు గొయ్యి త్రవ్వి దానిలో విరాధుణ్ణి పడవైచి, బండరాళ్ళు తెచ్చి ఆ గొయ్యిని పూడ్చాడు. అటులనే ఈ అహంకారాన్ని తలెత్తకుండా, గట్టి ఇంద్రియ నిగ్రహంతో, సాధన సంపత్తి పరుడై, అచలమార్గాన్ని ఆశ్రయించి, సద్గురునే చేరి ఆశ్రయించి నాల్గు శుశ్రూషలు గావించి, క్రమశిక్షణతో సద్గురుకృపను పొంది సహస్రారంలో యున్న ఆ సద్గురు కృపతో, లేనివాడవై పరిపూర్ణతను సాధించడమే విరాధుని వధ యొక్క కథా సారాంశము. ఇది చాలా ముఖ్యమైన కథాసారాంశము.

అరణ్యకాండ :

'అరణ్యం' అంటే ప్రశాంతస్థితి. అ+రణ్యం అనగా రణ్యం = యుద్ధం. అరణ్యం అనగా యుద్ధము లేనిది. అనగా ప్రశాంతస్థితి. అరణ్యవాసం 14 సంవత్సరములు అనగా అంతఃకరణ చతుష్టయంలోను, పది ఇంద్రియాలలోనూ మొత్తం 14 వాటిలో నివసించడానికి, శాంతిని సాధించడానికి రాముడు అంటే ఆనందాంశతో కూడిన సాధకుడు పూనుకోవడమే అరణ్యకాండ. ప్రశాంతస్థితిని సాధించే సాధనలు ఎన్నెన్నో ఈ అరణ్యకాండలో అనేక కథావిధానాలతో వ్యంగ్యంగా చెప్పబడినా అంతరార్థం మాత్రం వేరు.ఆత్మావంతుడైన రాముడు మహారణ్యమైన దండకారణ్యాన్ని ప్రవేశించి, తేరిపార చూడ శక్యం కానటువంటివాడై తాపసాశ్రమ మండలాన్ని దర్శించేడు. ఆ ఆశ్రమ సమూహంకు శచీర పరీక్షిప్తమై బ్రహ్మసంబంధమైన సంపత్తుతో కూడి ఉంది. అని వాచ్యార్థం. రాముడు ఆత్మవంతుడు అనగా వరమాత్మను సాధించే యత్నం చేస్తున్న సాధకుడు అని అర్థం. తాపసాశ్రమ మండలాన్ని అనగా తావం ఆదిభౌతిక, ఆదిదైవిక, ఆధ్యాత్మిక తాపత్రయములను నశింపచేసినదగు, ఆశ్రమ = శ్రమలేని సాత్వికి వృత్తుల యొక్క మండలం = సమూహము అనగా తాపశాంతిని కల్గించేవిగా తనలో నున్న సాత్విక వృత్తుల సమూహాన్ని చూశాడు. అని అంతరార్థం చెప్పుకోవాలి. "కుశచీరపరిక్షిప్తం" అనగా భూమి యందు శయనించి యున్న అనగా మాయ వ్యాపించి బ్రహ్మజ్ఞాన సంపత్తుతో కూడి ఉంది. అని అర్థం. పరిపూర్ణసాధన పూర్తయ్యి పరిపూర్ణులు అయ్యేంత వరకు బ్రహ్మజ్ఞానం ఎంత కల్గినా సాత్విక భావాలు కూడా మాయచే కప్పబడి ఆ ముసుగులో నుండి తొంగి చూస్తుంటాయి. ఆ మాయను తొలగించడానికి ఇంకా పదిఇంద్రియాలలోను, అంతరంగ చతుష్టయంలోను ప్రశాంతతను సాధించవలసియే యున్నది. ఇంద్రియ చలనం యున్నప్పుడే ఐహిక భోగ సంబంధాలు ఉంటాయి. అదే మాయావరణం. ఆ మాయావరణాన్ని తొలగించాలంటే భోగలంపటకం సంపూర్ణంగా శాంతించాలి. ఇహముత్రార్థ ఫలభోగ విరాగం కావాలి. అందుకు పద్నాలుగు ఇంద్రియాలలోను ప్రశాంతత సాధించాలి. అందుకే రామునికి (సాధకునికి) పద్నాలుగు సంవత్సరాలు అరణ్యవాసం విధించబడింది. అలాగే శ్రీకృష్ణుడు సాందీపుని ఆశ్రమంలో 12 సంవత్సరాలు గురుసేవ చేశాడు అన్నదాని రహస్యం. ఆ విషయం సాధకుడు గుర్తించి సాధనను సాగిస్తున్నాడు. ఆ సాధకునిలో ఉన్న సాత్వికతలోని దుర్దర్శమైన చిత్రం. దీనిని ప్రతి సాధకుడు స్వానుభవముతో తప్ప వాచార్థంతోనూ, మాటలగారడీలతోనూ, ఉపన్యాసములతోనూ అవగాహన

(ఇంకా ఉన్నది)

ఆడబిడ్డకు రక్షణ ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం

- అనంతపురం జిల్లా రాప్తాడులో దారుణం, తరగతి గదిలోనే పాశవిక దాడి- హోం మంత్రి అనిత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి

కాకినాడ,సత్యదీపిక ఉదయం :

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో ఆడబిడ్డలను రక్షణ లేకుండా పోయిందన్నారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడులో అత్యంత పాశవికంగా 10వ తరగతి విద్యార్థిని పై దాడి చేయడం దారుణమన్నారు. నిందితుడు ఏకంగా తరగతి గదిలోకి వెళ్లి అందరూ చూస్తుండగా దారుణానికి పాల్పడటం కలచి వేసిందన్నారు. తోటి



విద్యార్థినుల కళ్ల ముందే ఇంతటి ఘోరమైన ఘటన జరగడం వారిపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందోనని ఆవేదన వ్యక్తం చేసారు. దాడిని అడ్డుకోబోయిన మరో బాలికకు తీవ్రగాయాలు అయ్యాయని, మొత్తం క్లాస్ రూమ్ లో టీచర్ సహా విద్యార్థులు షాక్ గురి అయ్యారని తెలిపారు. ఉన్మాది దాడిలో గాయపడిన విద్యార్థిని ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుందని తెలిపారు. మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఇంతటి ఘోరమైన ఘటనకు రాష్ట్ర హోం మంత్రి అనిత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. తమ శాఖల పరధిలో ఏం జరుగుతుందో తెలియని స్థితిలో మంత్రులు ఉన్నారని మండిపడ్డారు. స్కూళ్లలో కూడా విద్యార్థులకు రక్షణ ఇవ్వలేని దుస్థితికి కారణమెవరని ప్రశ్నించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్, హోం మంత్రి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. తరచూ ఆడ బిడ్డలు, మహిళలపై దాడులు జరుగుతున్నా సంబంధిత శాఖల మంత్రులకు కనీసం చీమ కుట్టినట్టైనా లేకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా రాప్తాడు బాలిక విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు, రాష్ట్రంలో బాలికల భద్రతపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేసారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి: డీసీపీ భాస్కర్

జైపూర్,సత్యదీపిక ఉదయం

శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించకుండా చట్టాలను కఠినంగా అమలు చేయాలని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ పోలీసు అధికారులను ఆదేశించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం జైపూర్ ఏసీపీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమీక్ష నిర్వహించారు.రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై నిఘా ఉంచాలని, చట్టవిరుద్ధ



కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లుతో పాటు సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అర్నాబ్ తుఫాన్ నష్టాన్ని కేంద్రాబృందానికి వివరించిన జిల్లాకలెక్టర్ మహేష్

- నష్టపరిహారంకోసం ఆశతో ఎదురు చూస్తున్న పంట నష్ట రైతులు, బాధితులు

రావులపాలెం, అక్టోబర్ 31(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)

అర్నాబ్ తుఫాన్ విలయతాండవానికి డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సంభవించిన భారీ నష్టాలను సమగ్రంగా అంచనా వేసేందుకు కేంద్ర ఉన్నత స్థాయి బృందం జిల్లాకు చేరుకుంది. రావులపాలెం సిఆర్సీ వద్దకు చేరుకున్న కేంద్ర అధికారుల బృందానికి జిల్లా కలెక్టర్ మహేష్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఘనస్వాగతం పలికారు. అనంతరం తుఫాన్ సృష్టించిన విధ్వంసం, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల నష్టాలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం నిశితంగా పరిశీలించింది.జిల్లాలో అర్నాబ్ తుఫాన్ కారణంగా ప్రధానంగా దెబ్బతిన్న వరి, ఉద్యానవన పంటలైన అరటి, కొబ్బరి తదితర పంటల నష్ట వివరాలను అధికారుల ద్వారా కేంద్ర బృందం అడిగి తెలుసుకుంది. నేలకొరిగిన భారీ వృక్షాలు, విరిగిపడిన విద్యుత్ స్తంభాలు, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, కోతకు గురైన రహదారుల పరిస్థితిని ఫొటోల ద్వారా కలెక్టర్ మరియు సంబంధిత శాఖల అధికారులు కేంద్ర బృందానికి వివరించారు. తీర ప్రాంతాల్లో వేటకు వెళ్లలేక, బోట్లు మరియు వలలు దెబ్బతిని ఉపాధి కోల్పోయిన మత్స్యకారుల స్థితిగతులు, వారికి వాటిల్లిన ఆస్తి నష్టాలపై కూడా కేంద్ర ప్రతినిధులు ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం తుఫాన్ ప్రభావం అత్యధికంగా ఉన్న మండలాల్లో పర్యటించి స్వయంగా పంట పొలాల్లోకి దిగి క్షేత్రస్థాయి నష్టాలను కేంద్ర బృందం పరిశీలించనుంది. కేంద్ర బృందం రాకతో జిల్లాలోని తుఫాన్ బాధిత రైతులు, కౌలు రైతులు మరియు మత్స్యకార కుటుంబాలకు త్వరితగతిన నష్టపరిహారం, తక్షణ సహాయక చర్యలు అందుతాయన్న బలమైన ఆశలు వ్యక్తమవుతున్నాయి.



అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన కోనేరు కోనప్ప

పెంచికల్‌పేట్, సత్యదీపిక ఉదయం :

అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అడిగి



తెలుసుకున్నారు. పెంచికల్‌పేట్ మండలంలోని పొతేపల్లి గ్రామానికి చెందిన కోనేరు అభిమానులు తెలిగా బాపు, చౌదరి నారాయణ, శంకర్, తెలిగ రామయ్యలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన శనివారం వారిని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.అనంతరం బొంబాయిగూడ గ్రామానికి చెందిన చౌదరి మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పొతేపల్లి సర్పంచ్ దుర్గం పోషన్న, నాయకులు జాజిమొగ్గ శ్రీనివాస్, చౌదరి తిరుపతి, ఉపాసి సంజీవ్, బండి వెంకటాచలం, చౌదరి బండన్న, షేక్ బాపు, పొట్టే సత్యనారాయణ, తొంబిరే రామన్న, అశోక్, పొట్టే కమలాకర్,పొట్టే నరేష్,పొట్టే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటి సంరక్షణకు వీబీ-గ్రామ్-జీ పనులు ప్రారంభం

జైపూర్,సత్యదీపిక ఉదయం :

భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వర్షపు నీటిని సంరక్షించే లక్ష్యంతో జైపూర్ మండల కేంద్రంలో వీబీ-గ్రామ్-జీ పథకం కింద శనివారం పలు అభివృద్ధి పనులకు




అధికారులు శ్రీకారం చుట్టారు.స్థానిక గ్రామపంచాయతీ పరిధిలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కమ్యూనిటీ సోక్‌పిట్‌లు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణ పనులకు మార్కౌట్ ఇచ్చారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూగర్భంలోకి ఇంకించేలా ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తద్వారా భూగర్భ జలమట్టాలు పెరిగే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వనజా రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎన్. రాజమల్లయ్య, సర్పంచ్ కూన భాస్కర్, ఈసీ రాజమొగిలి, పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.
భవన నిర్మాణ కార్మికులకు మీ ప్రోత్సాహం అందించాలి
చిన్నీ ప్లానర్స్ లిజె. బి. రావ్

స్పందించిన రాంకో సిమెంట్ యాజమాన్యం

- నవంబర్ 1తేది రాంకోసిమెంట్స్ జోనల్ మేనేజర్ ఫిరోజే , తూర్పు పచ్చిమగోదావరి జిల్లాల మేనేజర్ సతీష్ వారి టీం కొత్తపేట హాజరు

కొత్తపేట, అక్టోబరు 31.(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)

సిమెంట్ రంగంలో దిగ్గజం ఏళ్ళ తరబడి వినియోగదారుల మనసు గెలుసుకుంటున్న సంస్థ రాంకో సిమెంట్ ఇటీవవ వారి ప్రొడక్ట్స్ హార్డ్ వర్కర్ గురించి సాంకేతిక సమాచారం అందించడంలో భాగంగా మా కార్యాలయంలో యాజమాన్యం తరుపున, సేల్స్ మేనేజర్ ఫిరోజ్ మరియూ సి.సి.డి మేనేజర్ సతీష్ కొత్తపేట మాకార్యాలయం చిన్నీ ప్లానర్స్ ఇంజినీర్స్ను కలిసి వివరించారు. ఈ నెల 10వతేదిన కోనసీమ జిల్లా



ఇంజనీర్స్ ప్లాంట్ విజిట్ టూర్ లో కొన్ని ప్రొడక్ట్స్ విశిష్టతలు గురించి వివరించారు. అసందర్భంగా ప్లాంట్ మేనేజర్ ప్రెసిడెంట్ కొన్ని సూచనలు ఇంజనీర్స్ ని కోరగా,డివిజన్ స్థాయిలో మీ ప్రోడక్ట్ తెలియ జేయాలని అంతే కాకుండా ఒక భవణం నిర్మాణంలో అత్యంత కష్టతరమైన పని చేసేవారు భవణ నిర్మాణకార్మికులని వారు పనిచేసే క్రమంలో ప్రమాదాలకు గురౌతూ ఉంటారని వారిలో కొందరికి ఇన్సూరెన్స్ వున్నా ఎంతోమంది కనీసం ఇన్సూరెన్స్ లేని పేదలు వున్నారని, అలాంటి వారికి మీ సంస్థ తరుపున ఆకుటుంబాలు వీధిన పడకుండా వారిజీవితాలకు కూడా భరోషా కల్పించి ప్రోత్సాహన్ని అందించాలని కోరగా రాంకో సంస్థ యాజమాన్యం అంగీ కరించడం సంతోషం, ప్రతి నెలా భవణ నిర్మాణకార్మికులు స్థానిక మీటింగ్ హాల్ నందు కలవడం పరిపాటి.అదే రోజు కలవడం వారికి సులువుగా ఉంటుందని. చిన్నీ ప్లానర్స్ భీమారావు అభిప్రాయం తెలియజేయగా సేల్స్ మేనేజర్ మరియూ సి.సి. డి మేనేజర్ ఏకీభవించారు.ఈ తొలి కలయిక నిర్మాణకార్మికులకు వారి వివరాలు తెలుసుకొని వారికి మ సంస్థ ద్వారా చేయగలిగే ప్రోత్సాహం వారి యాజమాన్యం అనుమతి పొంది చేయగలమని తెలియజేసారు. వారి ప్రొడక్ట్స్ హార్డ్ వర్కర్స్ గురించి వివరించారు. నవంబర్ 1 వ తేదీ న జరగబోయే కలయిక విజయవంతం కావాలని ఆశభావం వ్యక్తం చేసారు.

కొత్తపేట నియోజకవర్గం అభివృద్ధి చూడండి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు వేసే ఓటు నేరుగా ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు చెందుతుంది - అభివృద్ధి కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థుల గెలుపు తప్పనిసరి - వైసీపీ హయాంలో పాలన కూల్చివేతలతోనే మొదలై అరాచకంతో సాగింది - కూటమి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది - ఆత్రేయపురం మండలం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

కొత్తపేట, అక్టోబర్ 31.
(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి అభ్యర్థులకు వేసే ఓటు నేరుగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు చెందుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆత్రేయపురం మండలంలో శనివారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, అనంతరం జడ్పిటిసి అభ్యర్థి గూడపాటి శ్రీనివాస్, ఎంపీటీసీ అభ్యర్థుల తరఫున కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలను కూటమి ఇచ్చిందని ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ చెప్పాం... చేస్తున్నాం.... చేస్తూనే ఉంటాం.... అని జరుగుతున్న అభివృద్ధిని నినదించారు. జగన్మోహన్ రెడ్డి 2019 ముందు ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ రోడ్డు మీద వెళ్తున్నాడు కదా అని ప్రజలు



ఒక్క ఛాన్స్ ఇచ్చారని అయితే తన పాలనను కూల్చివేతలతో మొదలుపెట్టి, అరాచకాలతో కొనసాగించి, ఆర్థిక విధ్వంసంతో ముగించాడని దుయ్యబట్టారు. జగన్ చేసిన దుర్మార్గాలకు ప్రజలు విసుగుచెంది ఎన్డీఏ కూటమికి రాష్ట్రంలో 164 సీట్లతో అధికారం కట్టబెట్టారని గుర్తు చేశారు. నవరత్నాలు నవ మోసాలుగా జగన్ పాలన సాగిందన్నారు. రైతు భరోసా 20 వేలు జమ చేస్తానని చెప్పి జగన్ కేవలం రాష్ట్రం వాటాగా రూ.7500 మాత్రమే జమ చేసి రైతుల్ని మోసం చేశాడని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక చెప్పింది చెప్పినట్లుగా ఏడాదికి రూ.20వేలు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం ప్రతి అన్నదాత ఖాతాలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద రూ.7 వేలు జమ చేయడం జరిగిందన్నారు. ఆత్రేయపురం మండలం అభివృద్ధికి గత రెండున్నర సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టమన్నారు. లొల్ల లాకుల పునర్నిర్మాణానికి నిధులు సాధించామన్నారు. కోనసీమ తిరుమల వాడపల్లి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామన్నారు. వసంత వాడ వద్ద అమర జీవి జలధార పథకం కింద వాటర్ హెడ్ నిర్మాణం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామాన సిమెంట్ రోడ్లు, విలేజ్ హెల్త్ క్లినిక్లు, డ్రైనేజీల నిర్మాణం జరిగిందన్నారు. ఈ రెండున్నర ఏళ్ల లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, స్థానిక సంస్థల్లో జడ్పిటిసి ఎంపిటిసి ల్లో కూటమి అభ్యర్థులు గెలుపు ద్వారా ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో నడవాలన్నారు. మండలంలోని ప్రతి ఎంపీటీసీ స్థానం, జడ్పిటిసి స్థానంలో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కొత్తపేట మండలంలో జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి విస్తృత ఎన్నికల ప్రచారం

- కూటమి పాలనలో పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం -- ప్రజా సమస్యలను ప్రస్తావించిన చిర్ల జగ్గిరెడ్డి - కూటమి నాయకులు ఓటు అడిగేముందు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ప్రజలకు సమాధానం చెప్పాలి - ప్రజా సమస్యలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అజెండా -- చిర్ల జగ్గిరెడ్డి

కొత్తపేట, అక్టోబర్ 31.
(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గారు ఈరోజు కొత్తపేట మండలంలో స్థానిక ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. కొత్తపేట మండల జడ్పీటీసీ అభ్యర్థి బండారు సత్తిరాజు (రాజా), మండలంలోని ఎంపీటీసీ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను



కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని, రోజువారీ కూలీ చేసుకునే కార్మికులు, చిరుద్యోగులు, చిన్న వ్యాపారులు కుటుంబ ఖర్చులను నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కూరగాయలు, వంట నూనెలు, పప్పులు, ఇతర నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో నెలవారీ కుటుంబ బడ్జెట్ తారుమారవుతోందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటి అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలు, మహిళలకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు సంబంధించిన భరోసా వంటి అంశాలపై ప్రజల్లో నెలకొన్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. హామీల అమలు విషయంలో ప్రజలకు కలిగిన ఆశలు, ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను బహిరంగంగా చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలు, ఎరువుల కొరత, వ్యవసాయ పెట్టుబడుల భారం, పంటలకు గిట్టుబాటు ధర వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలు గ్రామాల అభివృద్ధికి కీలకమని, ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకత్వాన్ని ఎన్నుకునే విషయంలో ప్రతి ఒక్కరూ అభ్యర్థుల పనితీరు, ప్రజలతో వారి అనుబంధం, గ్రామాభివృద్ధిపై వారి ప్రణాళికలను పరిశీలించాలని ఈ సందర్భంగా వివరించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని, ప్రజలకు అండుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తుందని చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి బండారు సత్తిరాజు (రాజా), ఎంపీటీసీ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోనసీమ కన్నీరు పెట్టింది...!
గలగల పారే గోదారి...
కళ కళ లాడే కాలువలు...
కలువల నవ్వుల చెరువులు...
పచ్చని పైరుల వరిచేలు...
కొబ్బరిచెట్ల కన్నెసొగసులు...
అరటితోటల అందాల ఆరబోతలు...



సుగంధ పరిమళ సువాసనల ఉద్యాన పంటలు...
మామిడితోరణాల ముంగిళ్లు...
మర్యాద మమతలు పంచే మనుషులు...
ఒకటేమిటి...
ప్రకృతమ్మ పచ్చని చీర కట్టుకుని
పరమానందంగా పరవశించే
పచ్చని పరవళ్ళ విరిసీమపై!
అర్నబ్ తుఫాను అగ్నినేత్రం విప్పింది!
అల్లకల్లోల అలజడితో అతలాకుతలం చేసింది!
అదిరిపడింది... బెదిరిపోలేదు!
ఎన్నో ఏళ్లుగా మా జీవితాలతో
అనుబంధాన్ని అల్లుకున్న వృక్షాలు...
మాకు నీడనిచ్చి, గాలినిచ్చి,
కూడు పెట్టే పంటలకు తోడునిలిచి,
మా జీవన రాగంలో స్వరాలైన చెట్లు...
పెనుగాలికి ఎదురు నిలిచి పెనుగులాడాయి!
కొమ్మరెమ్మా తెగిపోయింది...
నేలతల్లిని ముద్దాడుతూ
నిలువెల్లా నేలకొరిగిపోయాయి!
రైతన్నను నిలువునా ముంచింది!
ఆకాశాన్నంటేలా నిటారుగా నిలిచి
అందని లోకాలను అరచేతిలో చూపిస్తూ...
అందిపుచ్చుకున్న సాంకేతిక
ప్రపంచ సమాచారాన్ని
అనుక్షణం మాకు అందించే సెల్ టవర్లు
తుఫాను తాకిడికి తలవంచాయి!
ప్రపంచంతో మా సంబంధాలను తెంచి
మమ్మల్ని ఏకాకుల్ని చేసాయి!
నిత్యం వెలుగు వెన్నెల వన్నెలతో మమ్మును
మురిపించే విద్యుత్ స్తంభాలు
వేలాదిగా విరిగిపోయాయి
ఒరిగిపోయాయి...
వైర్లతో సహా నేలరాలిపోయాయి!
కోనసీమను కటిక చీకటి వాకిట్లోకి నెట్టేశాయి!
అవును...
అర్నబ్ కన్నెర్ర చేసింది!
అందాల సీమపై ఆగ్రహం చూపించింది!
బంధాల ప్రకృతిని పెకలించాలని ప్రయత్నించింది!
ప్రకృతి ఒడిలో పరవశించే
పచ్చని కోనసీమ...
పెనుతుఫాను దెబ్బకు ఒక్కసారిగా విస్తుపోయింది
మా కోనసీమ కన్నీరు పెట్టింది!
--- ఓ కోయిల 9963359259

రాజోలు వైఎస్సార్సీపీ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీలో పితాని రామమోహనరావు

రాజోలు, అక్టోబర్ 31 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి)

రాజోలు మండల వైఎస్సార్సీపీ జెడ్పిటిసి అభ్యర్థిగా పితాని రామమోహనరావు (పితాని రాంబాబు) పోటీలో నున్నారు. ఈ మేరకు వివరాలలోకి వెళ్ళితే తాటిపాక గ్రామానికి చెందిన పితాని రామమోహనరావుకు గ్రామంలోను, మండలంలోని వివాదరహితుడిగా మంచి పేరుతో పాటుగా మంచి పరిచయాలు కూడా ఉన్నాయి. పితాని రామమోహనరావు సతీమణి మర్మవతి తాటిపాక మార్కెటింగ్ యార్డు చైర్మన్ గా పనిచేసిన కాలంలోనున్న పరిచయాలు, మండలంలో ఆమెకున్న మంచి పేరు పితాని రామమోహనరావుకు కలిసొచ్చే అంశాలుగా చెప్పొచ్చు. పితాని రామమోహనరావుకు అందరితోనూ కలివిడిగా కలిసిపోయే మనస్తత్వం ఉండటం వల్ల తన స్వంత సామాజిక వర్గంలోనే కాకుండా అన్నీ సామాజిక వర్గాలలో కూడా మంచి పట్టు ఉండటం విశేషం. అందరి సమస్యలను అతని సమస్యలుగా భావించి ఆ సమస్యలను చాకచక్యంగా పరిష్కరించే నేర్పరితనం ఉన్న వ్యక్తిగా ప్రజల్లోకి వెళుతున్న పితాని రాంబాబుకు ప్రజల నుండి ఏ విధంగా మద్దత్తు లభిస్తుందో వేచి చూడాల్సిందే..? ఇదిలా ఉండగా రాజోలు మండలంలో ప్రజలకు సేవ చేసుకునే అవకాశం వస్తుందని పితాని రామమోహనరావు మాట్లాడుతుండటం పితాని రామమోహనరావుకు ఆత్మవిశ్వాసం ఎక్కువే అనేది స్పష్టమౌతుంది. ప్రజలు పితాని రామమోహనరావుకు అవకాశం ఇస్తారో..? లేదో..? కాలమే నిర్ణయిస్తుంది. అంతవరకూ వేచి చూడాల్సిందే..

ఐక్య భారత నిర్మాణంలో పటేల్ పాత్ర చిరస్మరణీయం

- దేశ సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత - తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ

మందమర్రి, సత్యదీపిక ఉదయం.

భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశానికి బలమని, దేశ ఐక్యతను కాపాడుతూ సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మందమర్రి తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేసి, సమైక్య భారతదేశ



నిర్మాణానికి విశేష కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం మండల తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించిన తహసీల్దార్, దేశ సమగ్రత, భద్రతను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలకంగా వ్యవహరించిన పటేల్, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భిన్న సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. ఆయన దృఢ సంకల్పం, రాజకీయ దూరదృష్టి, సమర్థ నాయకత్వం కారణంగా దేశ ఐక్యతకు బలమైన పునాదులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం సాగించిన బర్దోలి సత్యాగ్రహం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనమని తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజల మధ్య పరస్పర గౌరవం, సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని సతీష్ కుమార్ శర్మ అన్నారు. కులం, మతం, ప్రాంతం వంటి భేదాలకు అతీతంగా భారతీయులమనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. దేశ సమైక్యతను కాపాడటం, ప్రజల్లో జాతీయ భావనను పెంపొందించడం ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఐకమత్యం, క్రమశిక్షణ, దేశభక్తి విలువలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా చేసే ప్రతిజ్ఞలు మాటలకే పరిమితం కాకుండా, నిత్యజీవితంలో ఆచరణలో పెట్టినప్పుడే పటేల్‌కు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజన్ కుమార్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

Regd.No.197/2012

SRI SAI VRUDDHA ASHRAMA WELFARE SOCIETY

జాతీయ తెలుగు దినపత్రిక

సత్య దీపిక

ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి



గంజాయి సేవించే, సరఫరా చేసే యువకులకు అర్ధరాత్రి సీపీ కౌన్సెలింగ్

మంచిర్యాలలో ఆకస్మిక తనిఖీలు.. గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం అర్ధరాత్రి మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డెర కాలనీ,వికాస్ నగర్ ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు.గతంలో గంజాయి సేవించడం, సరఫరా చేయడం వంటి నేరాలకు పాల్పడి కేసులు నమోదైన యువకుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించి,గంజాయి వినియోగం వల్ల కలిగే ఆరోగ్య,కుటుంబ,సామాజిక దుష్పరిణామాలను వివరించారు.యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,ఇతరులను కూడా వాటి వినియోగానికి ప్రోత్సహించవద్దని సూచించారు.సీపీ మాట్లాడుతూ గంజాయి సేవించడం వల్ల మొదట నష్టపోయేది వారేనని,వారి ఆరోగ్యంతో పాటు కుటుంబ గౌరవం, భవిష్యత్తు కూడా దెబ్బతింటాయని తెలిపారు.కొద్దిపాటి డబ్బు కోసం గంజాయిని సరఫరా చేస్తూ ఇతర యువత జీవితాలను నాశనం చేయడం సరికాదన్నారు.ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి యువతకు సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి,వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మొదటిసారిగంజాయి వినియోగానికి పాల్పడిన యువకుల్లో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరపున కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు,అవసరమైన వారికి డీ-అడిక్షన్ సహాయం అందిస్తామని తెలిపారు.అయితే యువతను గంజాయి వ్యసనానికి ప్రోత్సహించే,సరఫరా చేసే వ్యక్తులపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గంజాయి మత్తులో రోడ్లపై గొడవలు చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడతాయని, ముఖ్యంగా చిన్నారులపై ప్రతికూల ప్రభావం పడుతుందని సీపీ పేర్కొన్నారు. యువకులు తమ ప్రవర్తనను మార్చుకుని కుటుంబ సభ్యులకు,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.యువతకు మంచి భవిష్యత్తు కల్పించేందుకు పోలీస్ శాఖ సహకరిస్తుందని సీపీ తెలిపారు.ఉపాధి, నైపుణ్య శిక్షణ, డీ-అడిక్షన్ వంటి అవసరాల్లో తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.గంజాయి వినియోగం, సరఫరాపై నిరంతర నిఘా కొనసాగించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సీపీ ఆదేశించారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గంజాయి సరఫరా మూలాలను గుర్తించి అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, మంచిర్యాల పట్టణ ఎస్సైలు ఆది మధుసూదన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహాలు, విభాగాలలో
గుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్ ప్రక్రియ పై సమావేశం

అదిలాబాదు టౌన్,సత్యదీపిక ఉదయం :

వివిధ ప్రభుత్వ వసతి గృహాలు, విభాగాలలో గుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్ ప్రక్రియను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కొనుగోలు కమిటీతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి సునీత కుమారి, గిరిజన సంక్షేమ శాఖ డిడి అశోక్, బిసి సంక్షేమ అధికారి సోనియా, పశు సంవర్ధక శాఖ అధికారి రామరావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,అక్టోబర్ 31,సత్యదీపిక ఉదయం

ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం



చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రత్యేక వాట్సాప్
గ్రీవెన్స్ సెల్

- అందిన

ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

వివరాలు 8లో



రైతుల సంక్షేమమే లక్ష్యంగా అగ్రిస్టాక్
టాస్క్ ఫోర్స్ కమిటీ పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయంతో, సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని



సూచించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో డిజిటల్ విధానాలను అమలు చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అర్హులైన రైతులందరికీ పారదర్శకంగా అందేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు సమాచారం, గణాంకాల నిర్వహణ ఎంతో కీలకమని, అందువల్ల వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, ఖచ్చితత్వంతో డేటాను నిర్వహించాలని సూచించారు. అగ్రిస్టాక్ ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, ఉద్యానవన శాఖ అధికారి రమణ, డీఆర్డీఓ విజయలక్ష్మి, సీపీఓ గంగారెడ్డి, డీసీఎస్ఓ రాజేందర్, డీవీఏహెచ్ఓ సురేష్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, ఎల్డీఎం రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద బాలుడికి ఉచితంగా రూ.7 లక్షల విలువైన ఓపెన్ హార్ట్ సర్జరీ

- జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకొచ్చిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం

అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఏడేళ్ల బాలుడికి ఉచితంగా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించేందుకు హైదరాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ముందుకొచ్చింది. సుమారు రూ.7 లక్షల వ్యయంతో నిర్వహించనున్న శస్త్రచికిత్స ఖర్చును పూర్తిగా తామే భరించడంతో పాటు,బాలుడి కుటుంబానికి భోజనం, రవాణా సౌకర్యాలను సైతం ఉచితంగా కల్పిస్తోంది.భోరజ్ మండలం పూసాయి గ్రామానికి చెందిన టాప్రే రేణుక, పొచ్చిరాం దంపతుల కుమారుడు ఏడేళ్ల అంజి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని గుర్తించిన జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో గత సెప్టెంబర్ 10న ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత పీడియాట్రిక్ కార్డియాలజీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో బాలుడికి వైద్య పరీక్షలు



నిర్వహించిన నిపుణులు తక్షణమే ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇందుకు సుమారు రూ.7 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. బాలుడి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం శస్త్రచికిత్సకు అయ్యే పూర్తి ఖర్చును భరించేందుకు అంగీకరించింది.అంతేకాకుండా బాలుడి కుటుంబానికి ఉచిత భోజనం, రవాణా సదుపాయాలు కూడా కల్పించింది.అలాగే, అదే వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న మరో 40 మంది చిన్నారుల్లోనూ గుండె సంబంధిత సమస్యలను వైద్యులు గుర్తించారు. వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి దశలవారీగా ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, వైద్య చికిత్సలు అందించేందుకు మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ముందుకొచ్చింది.పేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు ముందుకొచ్చిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి బాలుడి తల్లిదండ్రులతో పాటు ఇతర చిన్నారుల కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ సింగ్ రాథోడ్, డీఏహెచ్ఓ సాధన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బియ్యం విక్రయ ధరలను తప్పనిసరిగా ప్రదర్శించాలి

- జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్

మంచిర్యాల,అక్టోబర్ 31, సత్యదీపిక ఉదయం :



బియ్యం విక్రయదారులు తమ విక్రయ కేంద్రాలలో వివిధ రకాల బియ్యం గరిష్ట విక్రయ ధరల వివరాలను ప్రజలకు కనిపించే విధంగా తప్పనిసరిగా ప్రదర్శించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల శ్రీనాథ్ ట్రేడర్స్, హరి ఓం ట్రేడర్స్, మహేశ్వరి ట్రేడర్స్ బియ్యం విక్రయ దుకాణాలను డి.టి., ఆర్.ఐ., ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బియ్యం విక్రయదారులు తమ విక్రయ కేంద్రాలలో వివిధ రకాల బియ్యం గరిష్ట విక్రయ ధరలను తెలిపే ప్లెక్సీలను తప్పనిసరిగా ఏర్పాటు చేసి ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. బి పి టి బియ్యం కిలోకు 66 రూపాయలు, తెలంగాణ సోనా / హెచ్ఎంటి బియ్యం కిలోకు 74 రూపాయలు, జైశ్రీరామ్ బియ్యం కిలోకు 79 రూపాయలకు మించరాదని తెలిపారు. హోల్‌సేల్ వ్యాపారులు, కిరాణా వర్తకులు, మిల్లర్లు, బియ్యం విక్రయదారులు ఈ ధరలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత ధరలకు మించి బియ్యం విక్రయించరాదని సూచించారు. వినియోగదారులకు ధరలపై స్పష్టమైన అవగాహన కల్పించేలా విక్రయ కేంద్రాలలో ధరల పట్టికలు, ప్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధరలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం--1955 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



లక్షలాది రూపాయల ప్రజాధనం ఖర్చు.. నిరుపయోగంగా డిజిటల్ మరుగుదొడ్లు!

మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మారినా మారని పరిస్థితి

మున్సిపాలిటీ, అగ్నిమాపక కేంద్రం, గవర్నమెంటీ హాస్పిటల్ వద్ద సపా పలుచోట్ల దుస్థితి..

డోర్లు మాయం.. ట్యాంకులు ఎత్తుకుపోయిన వైనం!



మంచిర్యాల, అక్టోబర్ 28:సత్యదీపిక ఉదయం

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రజలకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో లక్షలాది రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన డిజిటల్ మరుగుదొడ్లు నిరుపయోగంగా మారుతున్నాయి. ప్రజలకు ఎంతో ఉపయోగపడాల్సిన ఈ సౌకర్యాలు నిర్వహణ లోపంతో నిరుపయోగంగా పడి ఉండటం విమర్శలకు తావిస్తోంది. మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిన తర్వాత నగరంలో పరిస్థితులు మారుతాయని ఆశించిన ప్రజలకు మాత్రం పాత సమస్యలే దర్శనమిస్తున్నాయి.

పేరుకే డిజిటల్ మరుగుదొడ్లు.. ఉపయోగం మాత్రం శూన్యం!

నగర ప్రజలు, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే సందర్శకులు, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆధునిక సౌకర్యాలతో డిజిటల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. అయితే వాటిని సక్రమంగా నిర్వహించకపోవడంతో ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణాల కోసం నిధులు ఖర్చు చేసిన అధికారులు, వాటి నిర్వహణపై ఎందుకు దృష్టి సారించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మున్సిపాలిటీ, అగ్నిమాపక కేంద్రం, గవర్నమెంట్ హాస్పిటల్ వద్దా ఇదే దుస్థితి!

డిజిటల్ మరుగుదొడ్ల సమస్య ఒక్కచోటుకే పరిమితం కాలేదు. మంచిర్యాల మున్సిపాలిటీ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం, గవర్నమెంట్ హాస్పిటల్ పరిసరాలతో పాటు నగరంలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు కూడా దయనీయ స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని చోట్ల తలుపులు కనిపించకపోగా, మరికొన్ని చోట్ల ట్యాంకులు సైతం లేకుండా పోయాయి. ఇంకొన్ని ప్రాంతాల్లో మరుగుదొడ్లు చెత్తాచెదారంతో నిండిపోయి వినియోగానికి అనుకూలంగా లేకుండా ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డోర్లు మాయం.. ట్యాంకులు లేవు.. చెత్తాచెదారం తిష్ట!

ప్రజలకు కనీస అవసరమైన మరుగుదొడ్లను ఏర్పాటు చేసినప్పటికీ, వాటిని వినియోగించుకునే పరిస్థితులు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. తలుపులు లేకపోవడంతో గోప్యత కరువవుతుండగా, ట్యాంకులు లేకపోవడం, పారిశుద్ధ్య నిర్వహణ లోపించడం వల్ల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. చెత్తాచెదారం పేరుకుపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి.ప్రజలకు ఉపయోగపడాల్సిన సౌకర్యాలు ఇలా నిరుపయోగంగా మారుతుంటే వాటి నిర్వహణ బాధ్యతలు ఎవరు చూస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని నగరవాసులు కోరుతున్నారు.

కార్పొరేషన్‌గా మారినా మారని పరిస్థితి!

మంచిర్యాల మున్సిపాలిటీ స్థాయి నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఎదగడంతో నగరంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు మరింత మెరుగుపడతాయని ప్రజలు ఆశించారు. అయితే కొన్ని ప్రజా సౌకర్యాల ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే ఆశించిన మార్పు కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కార్పొరేషన్ హోదా పెరిగినా ప్రజలకు అవసరమైన సౌకర్యాల నిర్వహణలో మాత్రం మార్పు కనిపించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. కొత్త సౌకర్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా, ఇప్పటికే ఉన్న వాటిని కాపాడటం, మరమ్మతులు చేయించడం, నిరంతరం పరిశుభ్రంగా ఉంచడం కూడా అధికారుల బాధ్యతేనని పేర్కొంటున్నారు.

ప్రజాధనం వృథా కావాల్సిందేనా?


ప్రజల పన్నుల రూపంలో సమకూరే నిధులతో నిర్మించిన సౌకర్యాలు ప్రజలకు ఉపయోగపడినప్పుడే వాటి ఏర్పాటు లక్ష్యం నెరవేరుతుంది. నిర్మాణాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి, ఆ తర్వాత నిర్వహణను గాలికి వదిలేస్తే ప్రజాధనానికి ఆశించిన ప్రయోజనం ఎలా చేకూరుతుందని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు.మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంత ఖర్చు చేశారు? వాటి నిర్వహణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? తలుపులు, ట్యాంకులు లేకుండా పోవడానికి కారణాలేమిటి? అనే అంశాలపై సంబంధిత అధికారులు పరిశీలన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏదీ?

మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నగరంలోని అన్ని డిజిటల్ మరుగుదొడ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉంది. మరమ్మతులు అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, తలుపులు, ట్యాంకులు, నీటి సరఫరా వంటి సదుపాయాలను పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అలాగే మరుగుదొడ్ల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, నిరంతర శుభ్రత కోసం ప్రత్యేక నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. నిర్లక్ష్యానికి బాధ్యులెవరో గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఇప్పటికైనా మేల్కొనాలి!

మంచిర్యాల నగరంలో ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలను అందుబాటులోకి



తీసుకురావడంపై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. డిజిటల్ మరుగుదొడ్లతో పాటు మున్సిపాలిటీ, అగ్నిమాపక కేంద్రం, గవర్నమెంట్ హాస్పిటల్ పరిసరాల్లో ఉన్న మరుగుదొడ్ల దుస్థితిని సరిదిద్ది, వాటిని ప్రజల వినియోగానికి అనుకూలంగా మార్చాలని నగరవాసులు కోరుతున్నారు. మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మారినంత మాత్రాన అభివృద్ధి సాధించినట్లు కాదు.. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన సౌకర్యాలు ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉంటే ప్రయోజనం ఏమిటి? ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజా సౌకర్యాలను పునరుద్ధరిస్తారా? లేక ప్రజాధనం ఖర్చయినా ప్రజలకు ఇబ్బందులు తప్పవా? అన్నది వేచి చూడాలి.

రాజుల సొమ్ము రాళ్లపాలు.. ప్రజల సొమ్ము రోడ్డుపాలు!

"రాజుల సొమ్ము రాళ్లపాలు.. ప్రజల సొమ్ము రోడ్డుపాలు" అన్నట్లుగా పరిస్థితి మారిందని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల పన్నుల రూపంలో సమకూరిన నిధులతో నిర్మించిన మరుగుదొడ్లు ప్రజలకు ఉపయోగపడకుండా, తలుపులు మాయం కావడం, ట్యాంకులు ఎత్తుకుపోవడం, చెత్తాచెదారంతో నిండిపోవడం చూస్తుంటే ప్రజాధనం వృథా అవుతోందనే భావన కలుగుతోందని వారు వాపోతున్నారు. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన సౌకర్యాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డిజిటల్ మరుగుదొడ్లను పునరుద్ధరించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే

ప్రత్యేక వాట్సాప్ గ్రీవెన్స్ సెల్

- అందిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాదు,సత్యదీపికు ఉదయం :

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రీవెన్స్ సెల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు.ప్రజలు తమ సమస్యలు, ప్రభుత్వ సేవల అందజేతలో జాప్యం, ఇతర ఫిర్యాదులను 9492341947 వాట్సాప్ నంబర్‌కు పంపవచ్చని తెలిపారు. ఈ నంబర్ ద్వారా అందిన ఫిర్యాదులు, వాటి పరిష్కార పురోగతిపై శనివారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో స్వీకరించి, వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. ఫిర్యాదులను కేవలం స్వీకరించడానికే పరిమితం కాకుండా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టి, పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు లేకుండా, సులభమైన విధానంలో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి అందిన అర్జీలపై నిర్లక్ష్యం వహించకుండా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ బాధితులకు వేగంగా, పారదర్శకంగా పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రవంతి, ఫిర్యాదుల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

పెంచికల్ పేట్, సత్యదీపిక ఉదయం :

పెంచికల్‌పేట్ మండలంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు ఆయా గ్రామ పంచాయతీలలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, సిబ్బంది రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడటంతో పాటు సోదరభావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బోడ రవీందర్, డీటీ చిన్ను, ఆర్ఐ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ జూగాడిరావు, ప్రశాంత్, కళావతి, జీపీఓలు అనిల్, షారుక్, పద్మ, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అక్షిత, టీఏ మహేష్, కార్యదర్శి కిష్టయ్య, ఆపరేటర్ అశోక్, గ్రామపంచాయతీలలో సర్పంచ్లు, కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



యు.డి.ఐ.డి., సదరం పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్

మంచిర్యాల,సత్యదీపిక ఉతయం :

యు.డి.ఐ.డి., సదరం కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి



చేయాలని సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సిఈఓ మాట్లాడుతూ జిల్లాలో యు.డి.ఐ.డి., సదరం శిబిరాల నిర్వహణను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న యు.డి.ఐ.డి. సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన దివ్యాంగులను గుర్తించి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు, ధ్రువీకరణ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ పనుల పురోగతిపై సమీక్షించి, సంబంధిత అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో యు.డి.ఐ.డి., సదరం కార్యక్రమాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డా. శ్రీధర్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, డి పి ఎం అన్నాజీ, మెప్మా పి.డి. సుభాష్, విద్యాశాఖ సిబ్బంది, సదరం డిఈఓలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై నాన్చుడు ధోరణి తగదు!

- అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రత్యేక జీవో ద్వారా స్థలాలు కేటాయించాలి

- జేఎన్‌జే సొసైటీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయం -ప్రభుత్వ తీరు పై టీడబ్ల్యూజేఎఫ్ ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబర్ 31,సత్యదీపిక ఉదయం :

రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యపు వైఖరిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా తప్పుబట్టింది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేసింది.ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు నిజాంపేటలో కేటాయించిన 32 ఎకరాల భూమిని పోలీసులు, రెవెన్యూ అధికారుల ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సీల్ వేయించడం ఏమిటని వారు ప్రశ్నించారు.గత 18 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లించి ఇళ్ల స్థలాల కోసం ఇంతకాలం ఎదురుచూస్తున్న జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజాం పేటలో సర్వే నంబర్ 332లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2 లో 38 ఎకరాల భూమి కేటాయించారని, ఈ భూమిని ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు హామీలిచ్చారని వారు గుర్తుచేశారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు అందిస్తామని ప్రకటించినప్పటికీ, ఆచరణలో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు నేటికీ సొంత ఇంటి స్థలం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ



జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరించకూడదని వారు హితవు పలికారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటనలకు, హామీలకే పరిమితం కాకుండా ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) జారీ చేసి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిజాంపేటలో జేఎన్‌జే సొసైటీకి కేటాయించిన భూమి విషయంలోనూ ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకొని సభ్యులకు న్యాయం చేయాలని వారు కోరారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను సమీకరించి చైతన్య యాత్రలు నిర్వహించడంతో పాటు ఇళ్ల స్థలాల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్ లు హెచ్చరించారు.


ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి,అక్టోబర్ 31, సత్యదీపిక ఉదయం :
దేశంలోని ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యత దినోత్సవం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని



జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో హాజరై వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం
ఖానాపూర్,అక్టోబర్ 31,సత్యదీపిక ఉదయం
ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనీ 11వ వార్డులో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో నూతన సిసి రోడ్డు పనులను ప్రారంభించిన నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ఖానాపూర్ మాజీ మున్సిపల్



చైర్మన్ రాజుర సత్యం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో గౌరవ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సహకారంతో మంజూరు అయినటువంటి సిసి రోడ్డు పనులను ప్రారంభించామని, కాలనీలోఎన్నో రోజుల నుండి రోడ్డు మరమ్మతులకు గురై ప్రజలు వాహనదారులు నానా రకాల ఇబ్బందులు పడుతున్నారని, ఈరోజు నూతన సిసి రోడ్డును వేయించడం జరిగిందని, మున్సిపాలిటీ ప్రతి వార్డులలో కూడా నూతన సిసి రోడ్లను ఎమ్మెల్యే మంజూరు చేస్తున్నారని త్వరలోనే ప్రతి వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని అన్నారు, అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాలు నాయక్ ,మున్సిపాలిటీ ఏ ఇ జాడి శ్రీనివాస్ ,మున్సిపాలిటీ సిబ్బంది సురేష్, కాలనీ వాసులుజలీల్ అహ్మద్ ,హమీద్ ఖాన్ ,విష్ణు రావు, కౌసర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి కుమ్రం సూరు 29వ వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షి షా
అదిలాబాదు,సత్యదీపికు ఉదయం : అమరజీవి కుమ్రం సూరు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వర్ధంతి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్,కుమ్రం సూరు నిర్వహణ కమిటీ చైర్మన్ టేకం భీంరావ్,కన్వీనర్‌కుమ్రరాజు,కమిటీ సభ్యులు,టేకం వసంతరావు,కోలాంసంఘంనాయకులుతదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేయండి... ప్రాణదాతలుగా నిలవండి: మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్







మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :
పోలీసు అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల పోలీసుల ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని డీసీపీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీసు అమరవీరులు ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజల ధన, మాన,ప్రాణాల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని తెలిపారు.వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందించాలనే ఉద్దేశంతో సంస్మరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పోలీసు అమరవీరులు తమ ప్రాణాలను అర్పించినట్లే, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కూడా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, క్లిష్టమైన శస్త్రచికిత్సల సమయంలో రక్తం ఎంతో అవసరమని, ఒకరు చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడే ప్రాణదానంగా మారుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పోలీసు సిబ్బందితో పాటు యువత, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని డీసీపీ పేర్కొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందించడంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.పోలీసు శాఖతో సమన్వయంతో రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు.మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు డాక్టర్ రెడ్డి,మహేందర్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ డీసీపీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, ఎస్ఐలు,మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జై భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సిహెచ్ మహేందర్,సీనియర్ మెంబర్ వి మధుసూదన్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల ప్రెసిడెంట్ పి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఏవి రావు, లయన్ డాక్టర్ కే సుగుణాకర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం
- జిల్లా కలెక్టర్‌రాజర్షి షా





ఆదిలాబాదు,సత్యదీపిక ఉదయం
దేశ ఐక్యత, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ ను అధికారులతో చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, డిఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ, జిల్లా అధికారులు మనోహర్, సునీత కుమారి, కలిం, రామరావు, కలెక్టరేట్ వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, న్యాయవాదులు, పాల్గొన్నారు.

కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

గోదావరిఖని,అక్టోబర్31,సత్యదీపికు ఉదయం :




తమ కుటుంబ సంక్షేమం కంటే సమాజ సంక్షేమానికే ప్రాధాన్యతనిస్తూ పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తారని, ఉద్యోగ విరమణ అనంతరం పోలీసు అధికారులు తమ కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.పోలీస్ శాఖలో 37 సంవత్సరాల పాటు సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ మొహద్ అబ్దుల్ జలీల్‌ను శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు తమ కుటుంబ సంక్షేమం కంటే సమాజ సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నిరంతరం సేవలందిస్తారని తెలిపారు.పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ సుదీర్ఘ సేవా కాలంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తించారని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించారని కొనియాడారు.వారి సేవలు, అంకితభావం రాబోయే తరాల పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ యోగా లేదా వ్యాయామం చేయాలని సూచించారు. కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ, సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఆనందమయ జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఏఓ శ్రీనివాస్,ఆర్ఐలు శేఖర్, మల్లేశం,రమేష్,సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, పదవీ విరమణ పొందిన అధికారి కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందుతున్న హోంగార్డుకు సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

పోలీస్ శాఖలో 21 సంవత్సరాల పాటు హోంగార్డుగా విశిష్ట సేవలందించిన బెల్లంపల్లి సబ్‌యూనిట్‌కు చెందిన హోంగార్డు షైక్ ఖాదర్ అహ్మద్ (HG-841) ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం బెల్లంపల్లి సబ్‌యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్న ఖాదర్ అహ్మద్ అందించిన సేవలను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి,జ్ఞాపికను అందజేశారు. పోలీస్ శాఖలో 21 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించిన ఖాదర్ అహ్మద్‌ను కమిషనర్ అభినందించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఏఓ శ్రీనివాస్,ఆర్ఐ పెద్దన్న,రమేష్,సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్ కుమార్, మంచిర్యాల జిల్లా హోంగార్డ్స్ ఇన్‌చార్జ్ ఏఆర్ఎస్ఐ బి. రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికుడి ఆత్మహత్యాయత్నానికి బాధ్యత ఎవరిది?
సింగరేణి యాజమాన్య నిర్లక్ష్యంపై విప్లవ కార్మిక సంఘాల జేఏసీ ఆగ్రహం



బెల్లంపల్లి, సత్య దీపిక ఉదయం:
సింగరేణి సంస్థలో కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో తీవ్ర ఆందోళనకర పరిస్థితులు నెలకొంటున్నాయని విప్లవ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్జీ-1 పరిధిలోని గోదావరిఖని జీడీకే-11 ఇంక్లైన్‌లో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బుచ్చిబాబు అనే కార్మికుడు తన మేనేజర్ ఎదుటే ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై వారు తీవ్రంగా స్పందించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బుచ్చిబాబు కొంతకాలంగా సెలవులో ఉన్నారని, కోలుకున్న అనంతరం తిరిగి విధుల్లోకి తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరినప్పటికీ సానుకూల స్పందన లభించలేదని సమాచారం. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, తోటి కార్మికులు అడ్డుకోవడంతో ప్రాణాపాయం తప్పిందని, ప్రస్తుతం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై విప్లవ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్మికుల నుంచి చందాలు వసూలు చేయడంపై చూపుతున్న శ్రద్ధ, వారి సమస్యల పరిష్కారంపై ఎందుకు చూపడం లేదని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలను సూటిగా ప్రశ్నించారు. ప్రమాదంలో గాయపడి ఉపాధి సమస్యను ఎదుర్కొంటున్న కార్మికుడికి అండగా నిలవాల్సిన సంఘాలు యాజమాన్యంతో చర్చించి న్యాయం చేయించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం పనిచేయాల్సిన సంఘాలు బాధిత కార్మికుడి సమస్యను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలని అన్నారు. ఒక కార్మికుడు ఇంతటి తీవ్ర నిర్ణయానికి వెళ్లే పరిస్థితి ఏర్పడటం వెనుక ఉన్న కారణాలను సమగ్రంగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘాలు తమ బాధ్యతను గుర్తించి బుచ్చిబాబుకు న్యాయం జరిగేలా కృషి చేయాలని జేఏసీ నాయకులు కోరారు. యాజమాన్యం తక్షణమే స్పందించి బాధితుడి ఉద్యోగ పరిస్థితిపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణిలో గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొంటూ, భవిష్యత్తులో పునరావృతం కాకుండా కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మణిరామ్ సింగ్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఏఐఎట్టియు) రాష్ట్ర కార్యదర్శి ఎం. పోచమల్లు, బెల్లంపల్లి కాంట్రాక్ట్ వర్కర్స్ నాయకులు గజ్జ దుర్గయ్య,మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

కోల్ మైన్స్ పెన్షన్‌ను 50 శాతానికి పెంచాలి
- కరువు భత్యంతో కూడిన కనీస పెన్షన్ రూ.15 వేలు చెల్లించాలి
- జనవరిలో ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి, జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు సిద్ధం కావాలి- బొగ్గు పెన్షనర్లకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపు.

బెల్లంపల్లి, అక్టోబర్ 31, సత్య దీపిక ఉదయం:
గత 28 సంవత్సరాలుగా పెండింగులో ఉన్న కోల్ మైన్స్ పెన్షన్‌ను కరువు భత్యంతో కూడిన 50 శాతానికి పెంచడంతో పాటు కనీస పెన్షన్‌ను రూ.15 వేలకు పెంచాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం బొగ్గు పెన్షనర్లందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామంలో శుక్రవారం రోజున సాయంత్రం నిర్వహించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బొగ్గు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వంపై, కోల్ ఇండియా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా వచ్చే జనవరిలో న్యూఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంతో పాటు జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సింగరేణి విశ్రాంత ఉద్యోగులందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. కోల్ మైన్స్ పెన్షన్‌ను కరువు భత్యంతో కూడిన 50 శాతానికి పెంచి, కనీస పెన్షన్‌ను రూ.15 వేలకు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డు వైద్య పరిమితిని ప్రస్తుతం ఉన్న



రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచాలని కోరారు. 2017 నుంచి పెరిగిన రూ.20 లక్షల గ్రాట్యుటీని అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.సొంత ఇళ్లు లేని విశ్రాంత ఉద్యోగులకు 250 గజాల స్థలాన్ని కేటాయించడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని, ఏరియా ఆసుపత్రుల్లో విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు అందించాలని కోరారు. గోల్డ్ అండ్ షేక్‌హ్యాండ్ ఉద్యోగులకు సైతం అవసరమైన మందులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటి పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు తమ రాజకీయ అవసరాల కోసం వివిధ వర్గాలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్నప్పటికీ, సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం సుమారు 35 సంవత్సరాల పాటు శ్రమించి, తమ జీవితాలను బొగ్గు గనులకే అంకితం చేసిన విశ్రాంత కార్మికులకు నెలకు రూ.350 నుంచి రూ.1,000 లోపు మాత్రమే పెన్షన్ అందుతున్న పరిస్థితి బాధాకరమన్నారు. ఆరు నెలలు లేదా ఐదేళ్ల పరిమితితో పదవులు నిర్వహించిన ప్రజాప్రతినిధులకు డబుల్ పెన్షన్లు అందుతున్నాయని, దశాబ్దాల పాటు సంస్థ అభివృద్ధికి కృషి చేసిన బొగ్గు కార్మికులకు మాత్రం అతి తక్కువ పెన్షన్ చెల్లించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంపై మేధావులు, బుద్ధిజీవులు ఆలోచించి విశ్రాంత బొగ్గు కార్మికులకు న్యాయం జరిగేలా తమ గొంతు వినిపించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, గౌరవ సలహాదారుడు ఎం. అంజన్న, కాసిపేట మండల సంఘం నాయకులు మేడి చంద్రయ్య, చిందం బాపు, దాగం రాజలింగు, కోరుమా భీమయ్య, అనపర్తి రాజలింగు, ఎగిరే రాగం తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి .. రక్తదాన శిబిరం నిర్వహణ

బెల్లంపల్లి, అక్టోబర్ 31, సత్య దీపిక ఉదయం:

పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆర్య వైశ్య భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన



ఏసీపీ కిరణ్ కుమార్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. రక్తదానం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని పేర్కొన్నారు. ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకుని స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ హనోక్, వన్‌టౌన్, టూటౌన్, తాళ్లగురిజాల ఎస్ఐలు, 12వ వార్డు కౌన్సిలర్ వాసు, 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత, పోలీస్ సిబ్బంది, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రజలు, యువకులు, నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

తాండూరు,అక్టోబర్31,సత్యదీపిక ఉదయం)

ప్రతి నెల చిరవ తేదీనా జరిగే పౌర హక్కుల దినోత్సవంను (సివిల్ రైట్స్ డే) తాండూరు మండలం మాదారం గ్రామపంచాయతీలోని పోచంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనాన్ని , కుల వివక్షతను పూర్తిగా తొలగించడమే లక్ష్యంగా మేమంతా పనిచేస్తామని అన్నారు.



ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. నేడు సమాజంలో ఎస్సీ ఎస్టీల పైన జరుగుతున్న దాడులకు మనకు కల్పించినటువంటి ఎస్సీ ఎస్టీ నిరోధక చట్టాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు. కుల వ్యవస్థ నిర్మూలన, సామాజిక న్యాయం, ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన, మరియు అధికారుల భావస్వామి అనే విషయంపై గ్రామంలోని ప్రజలందరికీ వివరించడం జరిగింది. సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ.. సమాజంలో ఎస్సీ ఎస్టీలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, వారంతా ఎక్కడ కూడా వెనుకబాటుకు గురికా వద్దని తెలియజేశారు. ఈరోజు జరుగుతున్న ఈ సభ ఎస్సీ ఎస్టీల కోసమే అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను చట్టాలను మనం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీలు అందరూ ఉన్నతమైన చదువులు చదువుకోవాలని, చదువు మంచి పరిజ్ఞానం అందించడమే కాకుండా, సమాజంలో గౌరవాన్ని తెస్తుందని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే ఈరోజు ఈ సభకు ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడికి, రెవెన్యూ అధికారులకు, పోలీసు అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. వీరంతా మనకు మార్గదర్శకంగా ఉండి న్యాయం జరిగేలా చూస్తారని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజల సమక్షంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యుడికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, తాండూరు మండల ఆర్. ఐ పద్మజ, పంచాయతీ సెక్రెటరీ శ్రీవాణి, వార్డు సభ్యులు గొర్లపల్లి బాణేష్, కాంగ్రెస్ నాయకులు జోరీగల రమేష్, ఆసంపల్లి శ్రీనివాస్, సిరికొండ సత్యనారాయణ, బొడ్డు సతీష్, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.
- కలెక్టరేట్‌లో ఘనంగా ఐక్యతా దినోత్సవ వేడుకలు.

నిర్మల్ ప్రతినిధి,సత్యదీపికు ఉదయం :

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు.భారత తొలి ఉప ప్రధాని, మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అధికారులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ



కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసినఉక్కుమనిషిపటేల్‌అనికొనియాడారు. అధికారులు, సిబ్బంది అంతా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని తెలిపారు. ఈ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ భవేశ్ మిశ్రాకు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల సంఘీభావం

- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన
- వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

భైంసా,అక్టోబర్31,సత్యదీపిక ఉదయం :



భైంసా పురపాలక సంఘ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై నిర్వహించిన సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాపై పలువురు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం టీజీఈజేఈసీ, పెన్షనర్ల సంఘం నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలిసి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఐఏఎస్ అధికారిగా గుర్తింపు పొందిన కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న అధికారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. భైంసా పట్టణ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కలెక్టర్‌కు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు ఎల్లవేళలా అండగా ఉంటాయని స్పష్టం చేశారు.కలెక్టర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించినా, అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఈసీ గౌరవాధ్యక్షుడు ఎం.సి. లింగన్న, చైర్మన్ వి. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పి.సి. రెడ్డి, టీజీవో ప్రధాన కార్యదర్శి రమేష్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి రవికుమార్, పెన్షనర్ల సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలకు సెయింట్ థెరిస్సా విద్యార్థి ఎంపిక

తాండూరు, (సత్యదిపిక ఉదయం)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్ జి ఎఫ్ స్కూలు గేమ్స్ అధ్వర్యంలో నిర్వహించినన జోనల్ స్థాయి అథ్లెటిక్స్ క్రీడ పోటీలలో సెయింట్ థెరిస్సా హైస్కూల్లో కి చెందిన డి. ఆశ్రిత అండర్ 14 గర్ల్స్ విభాగం లో షాట్ పుట్ లో మంచిర్యాల జిల్లా తరుపున ఉమ్మడి అదిలాబాద్ లోని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నిర్వహించిన జోనల్ స్థాయిలో పాల్గొని మొదటి స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ బ్రదర్ అంటోనీ తెలిపారు.ఈ సందర్భంగా బ్రదర్ మాట్లాడుతు నవంబర్ 10వ తేదిన హనుమకొండ లో ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన చేయాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు.ఎంపికైన క్రీడాకారులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



భూసార పరిరక్షణతోనే అధిక దిగుబడులు..ఏఓ

పెంచికల్ పేట్, సత్యదీపిక ఉదయం :

రైతులు భూసారాన్ని పరిరక్షించుకుంటూ, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా సాగాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ సూచించారు. శనివారం పెంచికల్‌పేట్ మండలంలోని చెడ్వాయి క్లస్టర్‌లో సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ (ఆత్మ) ఆధ్వర్యంలో భేత్ బచావో అభియాన్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఓ రామకృష్ణ మాట్లాడుతూ సమతుల్య ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ, జీవ ఎరువుల వాడకంతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. సాయిల్ హెల్త్ కార్డుల ఆధారంగా ఎరువులు వినియోగిస్తే సాగు ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. పంట అవశేషాలను కాల్చకుండా సద్వినియోగం చేసుకోవాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.భూగర్భ జలాల తగ్గుదల, రిజర్వాయర్లలో నీటి లభ్యత కొరవడుతున్న నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. అనంతరం వరి పొలాలను సందర్శించి కంకినల్లి, అగ్గితెగులు నివారణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నానాజీ,ఏఓఏ వెంకటేష్, వంశీ, రైతులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీకి పట్టణ కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

బెల్లంపల్లి, అక్టోబర్ 31, సత్య దీపిక ఉదయం:

భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ



నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని, దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం ఆమె అందించిన సేవలు, నాయకత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మల్లారపు చినరాజం, బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ అబ్జల్, డీసీసీ జిల్లా కార్యదర్శి జమ్మికుంట విజయ్, కౌన్సిలర్లు చింతల వసంత, దామెర శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కన్నూరి వెంకటేష్, దెబ్బేటి రమేష్, గుజ్జ రవి, అధికార ప్రతినిధి దేవసాని ఆనంద్, ఉపాధ్యక్షులు ఎండీ వాజీద్, పరమేష్, ఖలీల్, అజీమొద్దీన్, కార్యదర్శి ఎల్తూరి శంకర్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంభాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మా నివాసాలను బోయపల్లి జిపిలో విలీనం చేయండి

- ఇంటి పన్నులు తాండూరుకు
- మెయింటనెన్స్ మాత్రం బోయపల్లి జీపీ

తాండూరు,అక్టోబర్ 31, సత్యదిపిక ఉదయం

తాండూరు మండలంలోని బోయపల్లి గ్రామ పంచాయతీలో దీర్ఘకాలిక సమస్య వెంటాడుతోంది. బోయపల్లికి ఆనుకొని



సుమారు 80 నివాసాలు ఇల్లు తాండూరు శివారులో ఉండడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి పన్నులు తాండూరు గ్రామ పంచాయతీకి చెలిస్తుండగా రోడ్లు, విడిలైట్లు, నీటి వసతి తదితర మెయింటనెన్స్ మాత్రం బోయపల్లి గ్రామ పంచాయతీ చూస్తుంది. ఇందులో ముఖ్య విషయం ఏమిటంటే ఈ 80 కుంటుంబాల ఓట్లు సుమారు 200 బోయపల్లిలోనే ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య తాండూరు, బోయపల్లి జీపీ అధికారులకు ప్రజా ప్రతినిధులకు తలనొప్పిగా మారింది. తాండూరు శివారులో ఉన్న నివాస ప్రజలు తమను బోయపల్లిలో కలపాలని గతంలో పంచాయతీ అధికారులకు దరకాస్తులు చేసుకున్నారు.దింతో ఆ ఇరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా కలిసి తాండూరు శివారులో ఉన్న 80 ఇళ్లను బోయపల్లి లో విలీనం చేయాలని జిల్లా అధికారులకు విన్నవించారు. మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తాండూరు శివారు పరిధిలో ఉన్న నివాసాలను బోయపల్లిలో కలపాలని ప్రజలు వేడుకుంటున్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల ప్రవీణ్

బెల్లంపల్లి, అక్టోబర్ 31, సత్య దీపిక ఉదయం:

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు దొంగల రాజ్ కుమార్ యాదవ్ (చింటు), కాంపెల్లి రాజాం, పెద్దనపల్లి గ్రామ సర్పంచ్ కల్వల శరత్ ఆయనతో కలిసి కేటీఆర్‌ను కలిశారు. ఈ భేటీలో నాయకులు



కేటీఆర్‌తో మర్యాదపూర్వకంగా మాట్లాడి పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా పార్టీ నాయకుల మధ్య సుహృద్భావ వాతావరణంలో సమావేశం కొనసాగింది. బెల్లంపల్లి ప్రాంతంలో పార్టీ కార్యకలాపాలు, స్థానిక రాజకీయ పరిస్థితులు, ప్రజాప్రతినిధుల పాత్ర వంటి అంశాలపై చర్చించి ఉంటారని రాజకీయ వర్గాల్లో ఆసక్తి వ్యక్తమవుతోంది.

నేషనల్ హైవే అంశంలో రైతులను అడ్డుపెట్టుకొని రఘునాథ్ రావు పై బురదజల్లడం మానుకోవాలి - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి నాగరాజు

- బీఆర్ఎస్ అంటేనే అవినీతి.. బీజేపీపై అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజలు నవ్వుకుంటారు

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

నేషనల్ హైవే అంశంపై పదేపదే రఘునాథ్ రావు పై రైతులను అడ్డుపెట్టుకొని కొంతమంది దళారులు విమర్శలు చేయించడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి నాగరాజు అన్నారు.హాజీపూర్, లక్సెట్టిపేట మండలాలతో పాటు ఇతర ప్రాంతాల రైతుల సమస్యల పరిష్కారం కోసం రఘునాథ్ రావు కేంద్ర మంత్రులను, నేషనల్ హైవే రీజినల్ అధికారులను కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. దీనికి సంబంధించిన ఫోటోలు, లేఖలు, తేదీలతో సహా ఫేస్‌బుక్,ఇతర సోషల్ మీడియా వేదికల్లో ఉన్నాయని,వాటికిసంబంధించిన స్క్రీన్‌షాట్‌లను మీడియా ముందు ఉంచామని పేర్కొన్నారు. కావాలనే ఉద్దేశపూర్వకంగా రఘునాథ్ రావుని బద్నాం చేయడం మానుకోవాలని రైతులను కోరారు. కొంతమంది తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రైతులను పావులుగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. అదేవిధంగా,బీఆర్ఎస్ నాయకుడు ఒకరు మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం పెనాయిల్ ,ఎల్ఈడీ లైట్ల కొనుగోళ్లలో స్కాం చేసిందంటూ ప్రెస్‌మీట్ పెట్టి ఆరోపణలు చేయడం విడ్డూరంగాఉందని నాగరాజు అన్నారు. మధ్యప్రదేశ్‌లో గత 21 సంవత్సరాలుగాబీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉందని,ఈ కాలంలో ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ సుమారు రూ.25 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. అందులో పెనాయిల్‌కుసంబంధించి రూ.33,000, ఎల్ఈడీ బల్బులకు సంబంధించి రూ.11,800 స్కాం



జరిగిందని ఆరోపించడం సిగ్గుచేటని విమర్శించారు.అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని, బీఆర్ఎస్ అంటేనే అవినీతి,అవినీతి అంటేనే బీఆర్ఎస్ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వేల కోట్ల రూపాయల స్కాంలు జరిగాయని, కాగ్ నివేదికలు సైతం ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలపై పలు అంశాలను వెల్లడించాయని అన్నారు.బీజేపీపై అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజలు నవ్వుకుంటారని, ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు.ఈసమావేశంలో జిల్లాఅధికార ప్రతినిధులు నాగరాజు, రాకేష్‌రెన్నా,బీజేపీజోనల్‌అధ్యక్షుడు రాజు, మున్సిపల్ కార్పొరేషన్ కన్వినర్ బొట్ల సత్యం గారు ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.